


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 79 | శుక్రవారం 7 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 79 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 7 FRIDAY NOVEMBER 2025 | PAGES : 8 | Rs :2-00


# ఉల్లి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



- ఉల్లి రైతులు నష్టపోకూడదనే సంకల్పంతో సీఎం చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు
- కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతుల్ని ఆదుకోలేదని హెక్టార్ కి 50000 ప్రకటించారు
- ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి.. ప్రభుత్వం మీ వెంటే, మీ పక్షానే నిలుస్తోంది
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా

అమరావతి, నవంబర్ 06: రాష్ట్రంలోని ఉల్లి రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు ?1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువ గల ఉల్లిని ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే 10 కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులుని ఆదుకోలేదని సీఎం చంద్రబాబు గ్రహించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారని, దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు ,కడప రైతులు పంట పాడై భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, ఉల్లి రైతులకు హెక్టార్‌కు ?50,000 చొప్పున నష్టపరిహారం అందించేందుకు తీసుకున్న నిర్ణయం రైతుకు నిజమైన అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కర్నూలు జిల్లాలో 15232 హెక్టార్లలో, 23316 మంది రైతులకు 76.16 కోట్లు, కడప జిల్లాలో 5681 హెక్టార్లలో, 6400 మంది రైతులకు 28.41 కోట్లు మొత్తంగా 20,913 హెక్టార్లలో, 29,716 మంది రైతులకు ?104.57 కోట్ల రూపాయల లబ్ధి పొందబోతున్నారని, త్వరలోనే డబ్బులను రైతులకు అందచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉల్లి పంటకు సంబంధించిన సమస్యలను ఆయా జిల్లాలో ప్రత్యేకంగా మానిటర్ చేయడానికి ప్రక్రియ మొదలుపెట్టామని అన్నారు. వాతావరణ మార్పులు, అనుకోని మార్కెట్ పరిస్థితులు వచ్చినా కూడా ప్రభుత్వం రైతు పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యలు మా సమస్యలే. పంటకు తగిన రక్షణ, సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం మీతో ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2020లో వైసీపీ ప్రభుత్వం ఉల్లి ధర పడిపోయినప్పుడు కేవలం క్వింటాకు ?770 మద్దతు ధర ప్రకటించి రైతులు దగ్గర ఉల్లి కొనుగోలు చేయకుండా మోసం చేశారు అని మంత్రి విమర్శించారు. జగన్ హయాంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుండి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే కొనుగోలు చేసి, రైతులకు కేవలం ?75 లక్షలు మాత్రమే చెల్లించారని ఆయన తీవ్రమైన విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం క్వింటాకు 770 రూపాయలు నిర్ణయఇస్తే , రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక నిర్ణయంతో క్వింటాకు ?1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా భారీగా కొనుగోలు జరిపించారని అది సరిపోదని హెక్టార్ కి రూ.50,000 సహాయంగా ఇస్తున్నాము అని మంత్రి గుర్తుచేశారు.

## నా కాన్వాయ్‌పై చెప్పులు, పేడ విసిరారు: బీహార్ ఉప ముఖ్యమంత్రి




న్యూఢిల్లీ : బీహార్‌లో తొలి దశ పోలింగ్ కొనసాగుతుండగా, లఖిసరాయ్ నియోజకవర్గంలో తన కాన్వాయ్‌పై ఆర్జేడీ మద్దతుదారులు దాడి చేశారని బీహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా ఆరోపించారు. ఆర్జేడీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆటవిక రాజ్యం తప్పదనడానికి ఈ ఘటనే నిదర్శనమని ఆయన అన్నారు. తన కాన్వాయ్?పై చెప్పులు, ఆవు పేడ విసిరారని, రాళ్లతోనూ దాడి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జేడీ కార్యకర్తలు పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఉప ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ విషయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని విజయ్ కుమార్ సిన్హా మీడియాతో చెప్పారు. ఈ ఉదయం అదే నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న విజయ్ సిన్హా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు, ఈ పరిణామంపై ఎన్నికల సంఘం స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాష్ట్ర డీజీపీని ఆదేశించినట్లు ఈసీ అధికారులు వెల్లడించారు.

### మీరు ఎవరిని డిసైడ్ చేస్తే వారే ఇక..

## జగన్ కీలక నిర్ణయం..!



అమరావతి: మాజీ సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం దిశగా వ్యూహాలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా అనుబంధ సంఘాల నేతలకు కీలక బాధ్యతలను అప్పగిస్తున్నారు. ఇక నుంచి తాను కార్యకర్తలతో మమేకవ్వాలని జగన్ నిర్ణయించారు. ఇందు కోసం త్వరలోనే సమావేశాలు ఉంటాయని వెల్లడించారు. అదే సమయంలో చంద్రబాబు పాలన పైన జగన్ ధ్వజమెత్తారు. ఫీజు బకాయిలు.. మెడికల్ కాలేజీల విషయంలో పోరాటానికి సిద్దం కావాలని పిలుపుని చ్చారు. గుగూల్ క్రెడిట్ ను చంద్రబాబు చోరీ చేసారని జగన్ ఆరోపించారు.వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులతో జగన్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో కీలక దిశా నిర్దేశం చేసారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ వాయిస్ గా మారి నిర్మాణాత్మక పాత్ర పోషించాలని సూచించారు. మీరు ఎవరిని డిసైడ్ చేస్తే వారే అధికారంలోకి వస్తారని వ్యాఖ్యానించారు. గుగూల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేసారని ఆరోపించారు. మెడికల్ కాలేజీల విషయంలో చెడు చేస్తున్నారని విమర్శించారు. మనకు ఇతర రాష్ట్రాల్లోనే పోటీ కాదని.. పోటీ ప్రపంచతోనే అని చెప్పుకొచ్చా రు. అత్యుత్తమ యూనివర్సిటీ కి చెందిన కోర్సులు అందుబాటులోకి తెచ్చామన్నారు. డిగ్రీల్లో కొత్త కోర్సులు తీసుకొని వచ్చామని చెప్పారు. చంద్రబాబు పాలనలో ఫీజు రీయంబర్స్ మెంట్ రూ 4,200 కోట్లు పెండింగ్ లో ఉందని వివరించారు. వసతి దీవెన కింద రూ 2,200 కోట్లు పెండింగ్ ఉందని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇవ్వగలిగామని జగన్ చెప్పారు. వార్డు, గ్రామ సచివాలయాల్లో 1.2 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 52 వేల మందిని ఆర్టీసీలో రెగ్యులరైజ్ చేసామని... ఆరోగ్య రంగంలో భారీగా ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. కాగా, ఇప్పుడు ఉద్యోగాల్లో కోత విధిస్తున్నారని విమర్శించారు. ఇక.. గుగూల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేసారని జగన్ విమర్శించారు. సింగపూర్ నుంచి కేబుల్ తీసుకు వచ్చేలా అంకురార్పణ చేసింది వైసీపీ ప్రభుత్వంలో అని చెప్పారు. ఆదానీ – గుగూల్ లో 2022 లో నోయిడా డేటా సెంటర్ అగ్రిమెంట్ ఉందని గుర్తు చేసారు. వైసీపీ హయాంలోనే అన్ని ఏర్పాట్లు జరిగాయని.. ఈ కారణంగానే గుగూల్ వస్తుందన్నారు. మూల పేట నుంచి కట్టుకుంటూ వెళ్లామని వివరించారు. భోగాపురం విమానాశ్రయానికి అన్ని అనుమతులు తీసుకొచ్చి శరవేగంగా నిర్మాణాలు చేసామని చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ సరి కాదన్నారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకం గా ర్యాలీలు 11వ తేదీ నుంచి 12వ తేదీకి మార్పు జరిగిందని వెల్లడించారు. డిసెంబర్ లో ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆందోళనలు ఉంటాయని జగన్ స్పష్టం చేసారు.

### ఏపీ నకిలీ మద్యం కేసు..

## నిందితుల బెయిల్ పిటీషన్ పై విచారణ వాయిదా

- ⊙ ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు చుక్కెదురు
- ⊙ మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 11కు వాయిదా
- ⊙ కౌంటర్ దాఖలు చేయాలని ఎక్సైజ్ పోలీసులకు న్యాయస్థానం ఆదేశం



అమరావతి:ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు మరోసారి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ కోసం వారు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎక్సైజ్ కోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీన చేపడతామని స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న జనార్ధన రావు, జగన్మోహన రావు, ప్రదీప్, రవి, శ్రీనివాస రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస రావు, సతీశ్ కుమార్‌తో పాటు మరొకరు తమకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇరు పక్షాల వాదనలను విన్నారు. అనంతరం, నిందితుల బెయిల్ పిటిషన్లపై వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని భవానీపురం ఎక్సైజ్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం నిందితులంతా నెల్లూరు కేంద్ర కారాగారంతో పాటు విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వారి బెయిల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది. .

### మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే..

## వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది: హెూంమంత్రి అనిత

- ☞ డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ☞ ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హెూంమంత్రి వంగలపూడి అనిత
- ☞ వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- ☞ కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- ☞ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- ☞ తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక




అమరావతి: ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హెూంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హెూం మంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలి ంచేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్టం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు.యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు.తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హెూం మంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

# ద్విచక్ర మోటార్ వాహనాలపై ప్రయాణించేవారు



రాయల్ జర్నలిజంకర్లపాలెం,నవంబర్ 06:ద్విచక్ర మోటర్ వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ పెట్టుకొని పరిమిత వేగంతో వాహనాలు నడపాలని కర్లపాలెం ఎస్సై రవీంద్ర తెలిపారు. గురువారం కర్లపాలెం భారత్ పెట్రోలు ఎదురుగా జాతీయ రహదారిపై వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన లైసెన్సులన్నీ బండి వెంట ఉంచుకోవాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని చెప్పారు. కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని అవగాహన కల్పించారు.

# సచివాలయ వ్యవస్థ జవాబుదారీగా ఉండాలి

- సమయపాలన క్రమశిక్షణ కచ్చితంగా పాటించాలి
- ప్రజలకు మెరుగైన సేవలందించాలి
- విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించం
- 9వ నంబర్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు,నవంబర్ 06(రాయల్ జర్నలిజం) సచివాలయ వ్యవస్థ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్ లోని 9వ సచివాలయాన్ని ఎమ్మెల్యే నసీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అటెండెన్స్ రిజిస్టర్, వివిధ సెక్రటరీల రిజిస్టర్ల నిర్వహణ పరిశీలించారు. ఎంత మంది సెలవుల్లో ఉన్నారు ? అనే అంశాలపై ఆరా తీశారు. అనంతరం సచివాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. ఒకరు పింఛన్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవడానికి వచ్చానని తెలపడంతో సంబంధిత సెక్రటరీని పిలిచి గ్రీవెన్స్ గురించి వివరాలు అడిగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణ, సమయపాలన కచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రజలకు సరైన సమాధానం చెబుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు సక్రమంగా చేరాలంటే సచివాలయం సిబ్బంది వారధిగా ఉండాలని చెప్పారు. గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ గందరగోళంగా ఉందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.



# కిడ్నీ బాధితుల ఆరోగ్యానికి పూర్తి భరోసా కల్పిస్తున్నాం

- నెఫ్రాలజిస్టు వైద్య సేవలను విస్తృతం చేస్తాం
- రోగులకు మందులు, పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు
- వచ్చే జనవరి నుంచి ఎ.కొండూరుకు కృష్ణా జలాలు పంపిణీ చేస్తాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ,నవంబర్ 06(రాయల్ జర్నలిజం)జిల్లాలోని ఎ.కొండూరు, పరిసర ప్రాంతాల్లోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని, నిరంతర పర్యవేక్షణతో వైద్య సేవలు అందిస్తున్నామని, రానున్న జనవరి నుంచి కృష్ణా జలాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వెల్లడించారు.ఎ.కొండూరు, పరిసర ప్రాంతాల్లో కిడ్నీ బాధితులకు అందిస్తున్న సేవలను పరిశీలించేందుకు గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎ.కొండూరు మండలంలో పర్యటించారు. తొలుత వైద్యాధికారులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం కృష్ణారావు పాలెం గ్రామంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పైకెక్కి నీటి నాణ్యతను పరిశీలించారు. పీహెచ్‌సీలో డయాలసిస్ సేవలు పొందుతున్న కిడ్నీ బాధితులతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ డయాలసిస్ సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. రోగులకు అవసరమైన మందులతో పాటు పౌష్టికాహారంపై దృష్టిసారిస్తున్నామన్నారు. రోగులు తప్పనిసరిగా వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్యకర జీవితం దిశగా పయనించాలని సూచించారు. నెఫ్రాలజిస్టు వైద్య సేవలను విస్తృతం చేసేలా విజిట్స్ పెంచనున్నట్లు తెలిపారు. వచ్చే జనవరి నుంచి ఎ.కొండూరుకు కృష్ణా జలాలు పంపిణీ జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.



# నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఓటర్ల గుర్తింపు కార్డులు అందజేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల),నవంబర్ 06 ఓటర్ల ప్రక్షాళన జాబితా (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్ల ప్రక్షాళన జాబితా తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లకు గురువారం వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్ఓ లు సర్వే చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి చెప్పారు. 2002 సంవత్సరం నాటి ఓటర్లు, 2025 ఓటర్ల జాబితాతో పోల్చి విచారణ చేయాలన్నారు. ఇంటింటా ఓటర్ల సర్వే విచారణ జరపాలన్నారు. 2002 సంవత్సరంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదన్నారు. 1987 నుంచి 2004 వరకు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల ను తండ్రి పేరుతో అనుసంధానించాలన్నారు. 2004 తర్వాత ఓటర్లుగా నమోదైన వారంతా తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. బి ఎల్ ఓ లు ఇంటింటా సర్వే చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలన తప్పనిసరిగా చేపట్టేలా అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఓటర్ల గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. వేమూరు నియోజకవర్గానికి ఈఆర్వో పోస్ట్ ఖాళీ అయిందని, తక్షణమే ఉప కలెక్టర్ ను నియమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఉప కలెక్టర్ నాగిరెడ్డి వేరొక జిల్లాకు బదిలీపై వెళ్లారని, ఆ స్థానంలో మరొకరిని నియమించాలని కోరారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్.కె షఫీ, తదితరులు పాల్గొన్నారు.





# ప్రత్యేక సమగ్ర సవరణకు సిద్ధంకండి

**ఓటర్ల జాబితా ఎస్ఐఆర్‌పై పూర్తిస్థాయి అవగాహన ముఖ్యం: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ,నవంబర్ 06(రాయల్ జర్నలిజం ) ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్–ఎస్ఐఆర్) ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు.గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్.. వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని కీలక సెక్షన్లు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రాధాన్యత, గత ఎస్ఐఆర్ (2002), సమగ్ర సవరణ ప్రక్రియలో భాగస్వామ్య పక్షాలు, బూత్ లెవెల్ అధికారి (బీఎల్‌వో), బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ), ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు తదితరుల పాత్ర, ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్), ఇంటింటి సందర్శన, పరిశీలన తదితర అంశాలతో పాటు రాజకీయ పార్టీల భాగస్వామ్యం గురించి సీఈవో వివేక్ యాదవ్ వివరించారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులతో మాట్లాడుతూ సన్నద్ధతలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియలోని ముఖ్య దశలపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ అవగాహన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. వివిధ ఫారాల పరిష్కారం, ఎపిక్ కార్డుల జారీ తదితరాలపైనా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో సమీక్షించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ పి.సలీమ్, డిప్యూటీ తహసీల్దార్ ఎ.గోపాలర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ 12వ గ్రాడ్యుయేషన్ డే



రాయల్ జర్నలిజం (బాపట్ల),నవంబర్ 06 బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ 12వ గ్రాడ్యుయేషన్ డే ని ఈ నెల 8వ తేదీన నిర్వహిస్తున్నట్లు గా గురువారం. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిలర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డాక్టర్ కె.మధు మూర్తి పాల్గొంటారన్నారు.అనంతరం. 12వ గ్రాడ్యుయేషన్ డే బ్రోచర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. దొడ్డపనేని వెంకయ్య చౌదరి జాయింట్ సెక్రటరీ , డా ఎన్ రమాదేవి ప్రిన్సిపాల్, పూర్వ ప్రిన్సిపాల్ డా.నజీర్, కో ఆర్డినేటర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# పాపం ఈ మహిళ..ఐఏఎస్ కు ప్రిపేర్ అవుతోంది..జాబ్ వచ్చిందనే భ్రమలో కలెక్టర్ ఆఫీసులో హడావిడి!

కామారెడ్డి జిల్లాలో ఓ హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది. ఐఏఎస్ కావాలనే కలతో ఏళ్ల తరబడి సివిల్స్ పరీక్షకు ప్రిపేర్ అవుతూ, ఆ ఒత్తిడిని తట్టుకోలేక చివరకు భ్రమలోకి వెళ్లిపోయిన ఓ మహిళా అభ్యర్థి కాసేపు అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టించింది. తాను కామారెడ్డి కలెక్టర్‌గా నియమితులయ్యానని నమ్మిన ఆ మహిళ నకిలీ సర్టిఫికెట్లతో కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుని "నా ఛాంబర్ ఎక్కడ?" అంటూ గందరగోళం సృష్టించింది. వివరాల్లోకి వెళితే ు కామారెడ్డి పట్టణానికి చెందిన ఆ మహిళ గత కొన్నేళ్లుగా %ఖూాజ% సివిల్స్ పరీక్ష కోసం తీవ్రంగా చదువుతోంది. కానీ ప్రతీసారి విఫలమవడంతో తీవ్ర నిరాశకు గురైంది. చివరకు డిప్రెషన్‌లో పడిపోయి, తానొక %×ూూ% అధికారినని, తన పోస్టింగ్ కామారెడ్డిలో కలెక్టర్‌గా వచ్చిందని నమ్మింది. ఆ నమ్మకంతోనే నవంబర్ 5న మధ్యాహ్నం సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో కలెక్టరేట్




కార్యాలయానికి వెళ్లింది. ఆమె చేతిలో ఉన్న నకిలీ %×ూూ% అపాయింట్‌మెంట్ సర్టిఫికెట్లను చూపిస్తూ "నేనే కొత్త కలెక్టర్... నా ఆఫీస్ ఎక్కడ?" అని అడగడంతో అక్కడి అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. మొదట సరదాగా మాట్లాడిన వారు, ఆమె నిజంగానే సీరియస్‌గా ఉందని గ్రహించగానే తక్షణమే భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఆ తర్వాత కొంత సేపటికి ఆ మహిళ అక్కడి నుంచి వెళ్లిపోయింది. అధికారులు వెంటనే ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టి, ఆ మహిళను తూప్రాన్ వద్ద గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తులో ఆమె గత కొన్ని సంవత్సరాలుగా సివిల్స్ ప్రిపరేషన్‌లో ఉన్నారని, ఉద్యోగం రాక మానసిక ఒత్తిడితో ఇలాంటి ప్రవర్తనకు దిగిందని తేలింది. ఆమెను ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉంచినట్లు సమాచారం. కామారెడ్డి ఈ సంఘటన మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణపై మరోసారి చర్చ తెరలేపింది. సివిల్స్ వంటి పోటీ పరీక్షల్లో విఫలమవడం ఓడిపోవడం కాదని, మానసిక స్థైర్యం చాలా ముఖ్యం అని నిపుణులు చెబుతున్నారు. "అదృష్టం అనేది కష్టపడే వారికి కాస్త ఆలస్యంగా దొరికే ఫలితం మాత్రమే" ు అంటూ స్థానికులు ఆ మహిళకు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సుడిగాలి బీభత్సం



మొన్నటి మొంథా తుఫాన్తో సతమతమైన తెలంగాణ రైతులకు మరోసారి ప్రకృతి కోపం ఎదురైంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతం వద్ద భీకరమైన సుడిగాలి (వాటర్ స్పౌట్) బీభత్సం సృష్టించింది. క్షణాల్లోనే వందలాది చెట్లు నేలకూలిపోయాయి. పదుల ఎకరాల్లో పంటలు నాశనం అయ్యాయి. రైతులు ప్రాణాల కోసం చెట్లను పట్టుకుని తామెదుర్కొన్న భయానక దృశ్యాలను గుర్తు చేసుకుంటే ఇంకా వణుకుతున్నారు. మంగళవారం సాయంత్రం పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామం సమీపంలో వర్షం పడుతుండగా, ఒక్కసారిగా గోదావరిలో నీటి సుడిగుండం ఏర్పడింది. సుమారు 60 మీటర్ల వెడల్పుతో ఉన్న ఈ సుడిగుండం ఆకాశాన్ని తాకుతూ దాదాపు 5 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించింది. దాని ధాటికి చెట్లు, పంటలు, వ్యవసాయ పరికరాలు క్షణాల్లో నేలమట్టమయ్యాయి. పొలాల్లో పనిచేస్తున్న రైతులు భయంతో పరుగులు తీయగా, కొందరు చెట్లను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం ు సుడిగుండం ఏర్పడిన సమయంలో ఎద్దుల బండి మోటార్‌ను తీసుకెళ్తోంది. కానీ ఆ సుడిగాలి దెబ్బకు బండి గాల్లోకి ఎగిరిపోయిందని, అదృష్టవశాత్తు ఎడ్లు తప్పించుకున్నాయని తెలిపారు. అయితే బండిలో ఉన్న పరికరాలు, సాధనాలు గాలిలోకి ఎగిరిపోయి మైళ్ల దూరంలో పడ్డాయని చెబుతున్నారు. సుడిగుండం ధాటికి సుమారు 10 ఎకరాల్లో పత్తి, మిరప పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. రైతులు కష్టపడి పెంచిన పంటలు క్షణాల్లో నేల మట్టం కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాళ్లవాగు వెంబడి ఉన్న అటవీ ప్రాంతంలో సుమారు 200 చెట్లు వేళ్లతో సహా కూలిపోయాయి. భూమి లూజ్‌గా ఉండటంతో చెట్లు సులభంగా నేలకొరిగాయని అటవీ అధికారులు తెలిపారు. గత సంవత్సరం ములుగు జిల్లా మేడారంలో ఇలాంటి సుడిగాలి బీభత్సం చోటుచేసుకున్న విషయం గుర్తుచేసుకుంటూ, ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. "ఇంత భయంకరంగా గాలి వీచడం మా జీవితంలో చూడలేదు%ూ% చెట్లు గాలిలో తిప్పుకుంటూ నేలకూలిపోయాయి. మేము చెట్లను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నాం" అని రైతులు కంటతడి పెట్టారు.


ప్రస్తుతం అధికారులు లెంకలగడ్డ మరియు పరిసర గ్రామాల్లో నష్టాన్ని అంచనా వేస్తున్నారు. సుడిగుండం గోదావరిలో ఏర్పడి లెంకలగడ్డ నుంచి మహాముత్తారం అడవుల వరకు ప్రయాణించినట్లు అంచనా. ఈ ఘటనతో మరోసారి ప్రకృతి ముందు మనిషి ఎంత చిన్నవాడో రైతులు గుండెల్లోని బాధతో చెబుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం దళితుల ఆత్మీయ సమావేశం



**జూబ్లీహిల్స్ హైదరాబాద్**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం దళితుల ఆత్మీయ సమావేశం బీజేఆర్ చౌరస్తాలో జరిగింది. తెలంగాణ రాష్ట్ర దండోరా ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో సీరియల్ నెం.2 ు చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని నాయకులు ప్రజలను అభ్యర్థించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగామంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ఏఐసీసీ సెక్రటరీ %ఁ% మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ. సంపత్‌వర్ధన్నపేట ఎమ్మెల్యే %ఁ% మాజీ ఐపీఎస్ కేఆర్ నాగరాజుపాల్గొన్నారు. "దళితుల అభ్యున్నతే మా లక్ష్యం" ు మంత్రి అడ్లూరి లక్ష్మణ్దళిత వర్గీకరణపై కేబినెట్ తీర్మానం ఇప్పటికే ఆమోదించామని, నిష్కపటమైన చిత్తశుద్ధితో దశలవారీగా అమలు చేస్తున్నామని మంత్రిఅన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం, దళిత%-%బహుజన గౌరవం కోసం నవీన్ యాదవ్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఇల్లు వెళ్ళి ప్రజల సమస్యలు చూశాం" ు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వెంగల్‌రావు నగర్ జవహర్ కాలనీ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను ప్రత్యక్షంగా గమనించినట్లు చెప్పారు. "అకాల వర్షాల సమయంలో కేటీఆర్ ు కేసీఆర్ ఒక్కసారి కూడా ప్రజలను పరామర్శించలేదు. ఇప్పుడు మాత్రం సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారు. మీరు ఎన్ని ఎత్తుగడలు వేసినా%ూ% నవీన్ యాదవ్ గెలుపు ఖాయం" అని నమ్మకం వ్యక్తం చేశారు. స్థానిక మహిళా వాసులు"గత పది సంవత్సరాలుగా ఒక్క పని చేయలేదు. ఇప్పుడు ఎన్నికల ముందు తప్పుడు హామీలు.. ఇక మోసం కాదు! ఈసారి కన్నతల్లి కాంగ్రెస్‌కు ఓటు నవీన్ యాదవ్‌కు విజయం" అని బస్తీ మహిళలు వెల్లడించారు. సభ అనంతరం స్థానిక బస్తీ వాసులు నాయకులతో సెల్ఫీలు, శాలువాలతో



ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ, దళిత సంఘాల నాయకులు, మహిళా కార్యకర్తలు, స్థానిక కాంగ్రెస్ నేతలు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# "నా ముగ్గురు కూతుళ్లు పంపిన జీతమా ఇది': చేవెళ్ల ఘటన పరిహారం చెక్కులు చూసి రోదించిన తండ్రి

చేవెళ్ల వద్ద జరిగిన భయంకర రోడ్డు ప్రమాదం తెలంగాణ రాష్ట్రాన్ని కలిచివేసింది. ఆ ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో తాండూరుకు చెందిన 13 మంది ఉండటంతో స్థానికంగా శోకసంద్రం అలుముకుంది. ప్రభుత్వం ప్రకటించిన రూ.7 లక్షల చొప్పున పరిహారం చెక్కులు నేడు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జరిగిన ఒక క్షణం అందరినీ కంటతడి పెట్టించింది ు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కుమార్తెలను కోల్పోయిన తండ్రి ఎల్లయ్య గౌడ్ చెక్కులను అందుకుంటూ బోరున రోదించారు. 'లినా ముగ్గురు కూతుళ్లు నాకు పంపిన జీతమా ఇది..?లి" అని ఆయన విలపించిన క్షణం అక్కడున్న అందరి హృదయాలను పగలగొట్టింది. తాండూరు వడ్డెర గల్లీకి చెందిన ఈ కుటుంబం చేవెళ్ల ప్రమాదంతో చీలిపోయింది. ఎల్లయ్య గౌడ్ కారు డ్రైవర్‌గా పని చేస్తూ, ఎంతో కష్టపడి ముగ్గురు కుమార్తెలను చదివించాడు. పెద్ద కూతురు తనూష ఎంబీఏ చదువుతోండగా, సాయిప్రియ డిగ్రీ ఫైనల్ ఇయర్, చిన్నది నందిని డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నారు. మంచి భవిష్యత్తు కోసం హైదరాబాద్ వెళ్తూ నవంబర్ 2న ఉదయం బస్సు ఎక్కారు. కానీ ఆ ప్రయాణమే వారికి చివరిది అయింది. చెవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సును టిప్పర్ లారీ ఢీకొట్టడంతో ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ కలిసి ప్రతి మృతుడి కుటుంబానికి రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించింది. నేడు తాండూరు ఎమ్మెల్యే లిబుయ్యని మనోహర్ రెడ్డిలి స్వయంగా బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు. అదే సందర్భంలో ఎల్లయ్య గౌడ్ కుటుంబానికి మొత్తం రూ.21 లక్షల చెక్కులను ఇచ్చారు. కానీ ఆ చెక్కులు చూసిన ఆయన కళ్లల్లో నిండిన నీరు చూసి అక్కడున్న ప్రజలు తట్టుకోలేకపోయారు. "ఇంత పెద్ద నష్టం నాకు ఎవరు పూడుస్తారు? ఈ చెక్కులు నా పిల్లల జీతమా?" అంటూ ఎల్లయ్య గౌడ్ విలపించగా, అక్కడి వాతావరణం ఒక్కసారిగా మౌనం చాటుకుంది. తాండూరు పట్టణం మొత్తానికి ఈ ఘటన తీరని బాధను మిగిల్చింది. చిన్న వయస్సులోనే ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు అందరి కళ్లలో కదిలే జ్ఞాపకాలుగా మారారు. స్థానికులు మాట్లాడుతూ ు



"ప్రభుత్వం ఇచ్చిన పరిహారం ఎంతైనా ఉపశమనమే కానీ, ఆ తండ్రి హృదయంలోని గాయాన్ని ఎవరూ నయం చేయలేరు" అని కన్నీరు మున్నీరు కార్చారు. తాండూరులో నేడు ఒక కుటుంబం గుండెల్లో మిగిలింది కేవలం మూడు ఫోటోలు, మూడు చెక్కులు, మూడు జ్ఞాపకాలు మాత్రమే. అవి చూసిన ప్రతి ఒక్కరి కళ్లలో తడిపిన ప్రశ్న ఒక్కటే ు లిప్రాణాల విలువ ఏంటీ..?

# డ్రగ్, గన్ కల్చర్‌కు కేటీఆరే మూలం

రేవంత్ రెడ్డి పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి వెళ్లిపోతున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తుమ్మల తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, రోజూ ఎందరో పారిశ్రామికవేత్తలు కొత్త పెట్టుబడులతో తెలంగాణకు వస్తున్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇటీవలి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను గుర్తుంచుకోవాలని తుమ్మల హితవు పలికారు. "పదేళ్ల బీఆర్ఎస్ పాలనను చూసిన ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారు. అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు" అని ఆయన అన్నారు.

# వందేళ్ల నిరీక్షణకు తెర.. రూ.16 కోట్లతో కృష్ణ రైల్వే స్టేషన్‌కు కొత్త రూపం!

నారాయణపేట జిల్లాలోని చారిత్రాత్మక కృష్ణ రైల్వే స్టేషన్‌కు ఎట్టకేలకు మహర్దశ పట్టనుంది. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తాజాగా రూ.16 కోట్ల నిధులు మంజూరు చేసింది. 1908లో బ్రిటిష్ పాలన కాలంలో నిర్మితమైన ఈ స్టేషన్ ఇప్పటివరకు పెద్దగా అభివృద్ధి చెందలేదు. ప్రయాణికులకు తాగునీరు, వెయిటింగ్ హాల్, పార్కింగ్ వంటి ప్రాథమిక సదుపాయాలే లేని పరిస్థితి నెలకొంది. అయితే, ఇప్పుడు ప్రభుత్వం స్టేషన్ సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసింది. రెండు ఆధునిక ప్లాట్‌ఫారాలు, లిఫ్ట్, ఎస్కలేటర్,



వెయిటింగ్ హాల్స్, కార్, బైక్ పార్కింగ్ ప్రాంగణాలు, తాగునీటి ట్యాంకులు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు. 2027లో జరగనున్న కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను వేగవంతం చేయాలని గుంతకల్లు డివిజన్ మేనేజర్ ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే దేవరకద్ర%-%కృష్ణ లైన్ ప్రారంభమవగా, వికారాబాద్%-%కృష్ణ లైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ మార్గాలు పూర్తి అయిన తర్వాత కృష్ణా రైల్వే స్టేషన్ జంక్షన్ స్థాయికి ఎదగనుంది. దీంతో రైళ్ల సంఖ్య, ప్రయాణికుల రద్దీ మరింత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. వందేళ్లుగా నిర్లక్ష్యం పాలైన ఈ స్టేషన్ ఇప్పుడు ఆధునిక రూపం దాల్చబోతోందన్న వార్తతో స్థానిక ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

# అనుమతి రద్దు.. బీజేపీ ఆగ్రహం

ఈ విషయంపై బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మారావు తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ఒకసారి అనుమతి మంజూరు చేశాక, మళ్లీ రద్దు చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. పోలీసుల తీరు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉందని మండిపడ్డారు. ఏదేమైనా, అనుకున్న ప్రకారం సాయంత్రం బోరబండలో సభ నిర్వహించి తీరుతామని ధర్మారావు స్పష్టం చేశారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించి, బండి సంజయ్ సభకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కోరారు. సభకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆయన గుర్తుచేశారు.

# ఆ ఊరికి పండగ తెచ్చిన పవన్ కళ్యాణ్ పర్యటన.. మాటిచ్చిన ఐదు నెలలకే..



అమరావతి :డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అల్లూరి జిల్లాలోని ఓ మారుమూల గ్రామానికి వెలుగొచ్చింది. ఇన్నేళ్లు కరెంట్ వెలుగు చూడని ఆ ఊరు నేడు విద్యుత్ కాంతులతో మెరిసిపోతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గూడెం గ్రామవాసులు కరెంట్ లేక ఇబ్బందులు పడేవారు. ఐదు నెలల కిందట అల్లూరి జిల్లా పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్ వద్ద తమ సమస్యలు చెప్పుకున్నారు. దీంతో గూడెం గ్రామానికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సాయంతో ఈ ఊరికి కరెంట్ వెలుగులు వచ్చాయి. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో.. ఆ ఊరికి తొలిసారిగా వెలుగు వచ్చింది. ప్రపంచానికి దూరంగా.. ఎక్కడో అడవిలో ఉండే ఆ గ్రామం నేడు కరెంట్ కాంతులతో మెరిసిపోతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని గూడెం గ్రామానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు తొలిసారి విద్యుత్ సౌకర్యం వచ్చింది. అనంతగిరి మండల కేంద్రానికి ఈ గూడెం గ్రామం 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ ఊరిలో 17 ఇళ్లు ఉంటాయి. అయితే భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా ఈ ఊరికి మాత్రం కనీస మౌలిక సదుపాయాలు లేవు. రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి వసతులు లేవు. అలాగే ఈ ఊరిజనానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు కూడా అంతంత మాత్రమే. పగటి వేళల్లో పనికోసం బయటకు వచ్చే ఈ ఊరిజనం.. రాత్రయితే చాలు కరెంట్ లేకపోవటంతో బిక్కు బిక్కుమంటూ కాలం గడిపే పరిస్థితి.అయితే సుమారుగా ఐదు నెలల కిందట ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ జిల్లా పర్యటనకు వచ్చారు. ఏప్రిల్ నెలలో అల్లూరి జిల్లాలో పర్యటించారు పవన్ కళ్యా. ఈ సందర్భంగా ఈ ఊరి జనం పవన్ కళ్యాణ్ వద్ద తమ సమస్యలను విన్నవించుకున్నారు. దీంతో గూడెం గ్రామానికి కరెంట్ కనెక్షన్లు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికారుల్లో కదలిక వచ్చింది. 17 ఇళ్లు ఉన్న ఈ గూడెం గ్రామానికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలంటే సుమారుగా.. 9.6 కిలోమీటర్ల పొడవునా విద్యుత్ లైన్లు వేయాలని అధికారులు అంచనా వేశారు. అడవులు, కొండమార్గంలో విద్యుత్ లైన్లు వేయాలంటే రూ.80 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని లెక్కగట్టారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం పథకమైన.. నాన్ పీవీజీటీ పథకం ద్వారా గూడెం గ్రామానికి అధికారులు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. అలాగే ప్రత్యామ్నాయంగా ఉంటుందనే ఉద్దేశంతో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి.. ట్రాన్స్ ఫార్మర్‌కి అనుసంధానం చేశారు. అలాగే గిరిజన గ్రామాల్లోనే తొలిసారిగా.. రూ.10.22 లక్షలతో విండ్, సోలార్ పవర్‌లతో కూడిన హైబ్రిడ్ పవర్ యూనిట్ కూడా అధికారులు ఏర్పాటు చేశారు.ప్రభుత్వం నుంచి ఊరిలోని గూడెం గ్రామంలోని ఒక్కో ఇంటికీ ఐదు బల్బులు, ఫ్యాన్ కూడా అందించారు. ఇన్నేళ్లకు తమకు కరెంట్ రావటంతో ఆ ఊరిజనం ఉప్పొంగిపోతున్నారు. తమ ఊరికి కరెంట్ తెచ్చిన పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# సుడిగాలి బీభత్సం.. క్షణాల్లోనే 200 చెట్లు నేల మట్టం.. గాల్లోకి లేచిన ఎద్దుల బండి



హైదరాబాద్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొన్నటి మొంథా తుఫాన్ నుండి కోలుకుంటున్న రైతులకు సుడిగాలి మరోసారి షాక్ ఇచ్చింది. లెంకలగడ్డ సమీపంలో గోదావరిలో ఏర్పడిన వాటర్ స్పౌట్ ధాటికి వందలాది చెట్లు నేల కూలాయి. పదుల ఎకరాల్లో పంటలు నేలమట్టమయ్యాయి. సుడిగాలి దెబ్బకు పొలాల్లో పనిచేస్తున్న రైతులు చెట్లను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ సుడిగాలి అటవీ ప్రాంతంలో బీభత్సం సృష్టించింది. గత సంవత్సరం కూడా ఇలానే ములుగు జిల్లా మేడారంలో సుడిగాలి బీభత్సం సృష్టించింది. ఆ వివరాలు..మొన్నటి వరకు మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. ఎడతెరపి లేని వానలతో వాగులు వంకలు పొంగి పోర్లాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక వరంగల్ పట్టణం అయితే పూర్తిగా నీట మునిగింది. ఈ తుఫాన్ దెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రైతులకు సుడిగాలి భారీ షాక్ ఇచ్చింది. ఒక్కసారిగా చెలరేగిన సుడిగాలి ధాటికి పదుల ఎకరాల్లో పంటలు నెలకొరిగాయి. చూస్తుండగానే క్షణాల వ్యవధిలో వందల చెట్లు నేల కూలాయి. మనుషులు సైతం గాలికి ఎగిరిపోతారేమో అనేంత భయంకరంగా సుడిగాలి వీచింది. దీంతో పొలాల్లో పని చేస్తున్న వారు, ఆరు బయట ఉన్న వారు చెట్లను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ సంఘటన మంగళవారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వెలుగు చూడగా ఆలస్యంగా తెలిసిందిగోదావరి పరివాహక ప్రాంతంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండలం ఉన్న లెంకలగడ్డ గ్రామానికి సమీపంలో సుడిగాలి బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా గాలులు సుడులు తిరిగడమే కాక..చూస్తుండగానే వాటర్ స్పౌట్ ఏర్పడటంతో.. అక్కడున్న వారు దానిలో చిక్కుకుపోయారు. కళ్ల ముందే క్షణాల వ్యవధిలోనే పచ్చని చెట్లు, పంటలు నేలకొరిగాయి. అక్కడే ఉన్న జనాలు చెట్లను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం వర్షం కురవడంతో.. పొలాల్లో ఉన్న రైతులు.. త్వరగా పనులు ముగించుకుని ఇంటి బాట పట్టారు. అయితే అదే సమయంలో గోదావరిలో ఏర్పడిన సుడిగుండం.. సుమారు 60 మీటర్ల వెడల్పుతో ఆకాశాన్ని తాకుతూ 5 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేసింది. ఇలా ఏర్పడిన నీటి సుడిగుండం(వాటర్ స్పౌడ్)లో పలువురు చిక్కుకున్నారు. ప్రాణ భయంతో కేకలేసినా లాభా లేకపోయింది. అలా ఆ నీటి సుడిగుండం వారిని కొంత దూరం మేర లాక్కెల్లింది. ఈక్రమంలో వారు తమకు దారిలో అడ్డువచ్చిన చెట్లను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. సుడిగాలి తీవ్రత తగ్గాక వారంతా ఇళ్లకు చేరుకున్నారు.మంగళవారం రాత్రి ఇంటికి చేరుకున్న రైతులు.. బుధవారం ఈ విషయాన్ని గ్రామస్తులకు చెప్పారు. దీంతో అందరు కలిసి పొలాల దగ్గరకెళ్లి పరిశీలించారు. ఈ సుడిగాలి దెబ్బలకు మోటార్లను తరలిస్తున్న ఎద్దుల బండి కూడా కొట్టుకుపోయిందని.. అదృష్టవశాత్తు ఎడ్లు తప్పించుకోగా బండిలో ఉన్న పనిముట్లు గాల్లో కొట్టుకుపోయాయని రైతులు తెలిపారు. సుమారు 10 ఎకరాల్లో పత్తి , మిరప తోటలు నేలకొరిగాయని చెప్పుకొచ్చారు.ఈ వాటర్ స్పౌట్ ప్రభావంతో రాళ్లవాగు వెంబడి అటవీ ప్రాంతంలో చెట్లు నేలకొరిగాయి. అడవిలో భూమి చాలా లూజుగా ఉండటంతో.. చాలా చోట చెట్లు వేళ్లతో సహా కూలిపోయాయి. భూమి గట్టిగా ఉన్న ప్రాంతంలో మాత్రం కొమ్మలు వాలిపోయాయి ఈ సుడిగాలి ధాటికి.. కిలోమీటర్ల వరకు 200 చెట్లు నేలమట్టం అయినట్లు స్థానికులు తెలిపారు. గోదావరిలో ఏర్పడిన నీటి సుడిగుండం.. లెంకలగడ్డ అటవీప్రాంతం నుంచి మహాముత్తారం అడవుల వైపు వెళ్లిందని అధికారులు తెలిపారు.ఇదే సుడిగాలి అటవీ ప్రాంతం వైపు కాక ఊర్ల దిశగా వెళ్లి ఉంటే భారీ ప్రాణ నష్టం జరిగేది అంటున్నారు. ఇదిలా ఉంటే గతేడాది సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో ములుగు జిల్లా మేడారం అటవీ ప్రాంతంలో ఇలానే సుడిగాలి బీభత్సం సృష్టించింది.

# తిరుమల శ్రీవారి భక్తులకు కొండపై గదులు దొరక్కపోయినా నో టెన్షన్.. కీలక నిర్ణయం



అమరావతి :తిరుమల పవిత్రతను కాపాడేందుకు టీటీడీ కొత్త పాలకమండలి ఏర్పాటైన తర్వాత కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు ఛైర్మన్ బీఆర్ నాయుడు. సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం, లడ్డూ నాణ్యత పెంపునకు ప్రాధాన్యతనిస్తున్నారు. తిరుపతిలో భారీ వసతి సముదాయాలు నిర్మించి, భక్తులను అక్కడి నుంచే తిరుమలకు తరలించే ప్రణాళిక సిద్ధమైంది. రేణిగుంట విమానాశ్రయానికి శ్రీ వేంకటేశ్వర ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌గా పేరు మార్చే ప్రతిపాదనలున్నాయి. టీటీడీ పాలకమండలి ఏర్పాటై ఏడాది పూర్తైన సందర్భంగా కీలక అంశాలను వెల్లడించారు.%తిరుమలలో వసతి గదులు , ఇతర అంశాలపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కీలక ప్రకటన చేశారు. టీటీడీ పాలకమండలి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, నన్నూరి నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి, అనుగోలు రంగశ్రీతో కలిసి మాట్లాడారు. గత ప్రభుత్వంలో తిరుమలలో దర్శనాలు, దుకాణాల విషయంలో సరైన పద్ధతి పాటించలేదని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమల పవిత్రతను కాపాడటానికి ప్రాధాన్యత ఇస్తున్నామని బీఆర్ నాయుడు చెప్పారు. సామాన్య భక్తులకు త్వరగా దర్శనం కల్పించడం, లడ్డూల నాణ్యతను మెరుగుపరచడం వంటి అనేక మంచి పనులు చేస్తున్నామని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమలను కాంక్రీట్ జంగిల్‌లా మారకుండా చూస్తున్నామన్నారు. ప్రస్తుతం తిరుమలలో 68 శాతం పచ్చదనం ఉందని, దానిని 80 శాతానికి పెంచుతామన్నారు. తిరుమలలో భక్తులకు వసతి కల్పించడానికి అదనంగా భవనాలు కట్టడం సాధ్యం కాదన్నారు. అందుకే తిరుపతిలో 50 ఎకరాల భూమిని చూశామని, అక్కడ 25వేల మంది భక్తులకు సరిపడా వసతి కల్పించేలా పెద్ద కాంప్లెక్స్‌లు నిర్మించాలని ఆలోచిస్తున్నామని చెప్పారు. ఈ కాంప్లెక్స్‌ల నుంచి భక్తులను బస్సుల్లో తిరుమలకు తీసుకెళ్లి, దర్శనం చేయించి, తిరిగి కిందకు తీసుకువచ్చే ప్రణాళికను అమలు చేస్తామని టీటీడీ ఛైర్మన్ వివరించారు.టీటీడీ పాలకమండలి తొలి సమావేశంలోనే అన్యమ తస్తులను తొలగించాలని నిర్ణయం తీసుకున్న విషయాన్ని బీఆర్ నాయుడు గుర్తు చేశారు. కొత్త పాలకమండలి వచ్చిన తర్వాత లడ్డూ, అన్నప్రసాదంలో నాణ్యత పెంచామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అక్రమంగా 1,500 వాణిజ్య షాపుల్ని కేటాయించారని చెప్పుకొచ్చారు. అలాగే తిరుమల పవిత్రతపై ప్రభావం పడుతుండటంతో వాటిని తొలగించాలని రెవెన్యూశాఖకు చెప్పామన్నారు. తిరుపతిలో ముంతాజ్ హోటల్‌కు గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన 20 ఎకరాల భూముల లీజును రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. మరోవైపు రేణిగుంట ఎయిర్‌పోర్టు పేరును మార్చే ప్రతిపాదనలు ఉన్నాయని.. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ పేరును శ్రీ వేంకటేశ్వర ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా మార్చే ప్రతిపాదనలు వచ్చాయని.. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుందని తెలిపారు.మరోవైపు టీటీడీ పాలకమండలి సభ్యుల దర్శన కోటాను గణనీయంగా తగ్గించుకున్నారని టీటీడీ ఛైర్మన్ తెలిపారు. సామాన్యులకు పెద్దపీట వేసేందుకు ఎన్నో నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గతం ప్రభుత్వం తిరుపతి ఫ్లైఓవర్‌కు 'శ్రీనివాస సేతు' అని పేరు పెట్టింది. ఇప్పుడు ఆ పేరును 'గరుడ వారధి'గా మార్చినట్లు తెలిపారు. అలాగే, విశాఖ శారదా పీఠానికి కొండపై కేటాయించిన భూముల లీజులను రద్దు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాల్లో నిత్యాన్నదానం కార్యక్రమాన్ని విస్తృతం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది పాలనలో టీటీడీకి రూ.1,000 కోట్ల విరాళాలు అందినట్లు అధికారులు తెలిపారు. ఒంటిమిట్ట ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం 100 గదులతో కూడిన వసతి గృహాన్ని నిర్మించనున్నారు. దీంతో పాటు, అక్కడ 108 అడుగుల ఎత్తైన జాంబవంతుని విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# ఏపీలో స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులకు పండగే.. రెడీగా ఉండండి, డిసెంబర్ 5న పక్కా



అమరావతి : ఏపీలో స్కూల్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు గుడ్ న్యూస్! ఈ ఏడాది కూడా మెగా పీటీఎం డిసెంబర్ 5న జరగనుంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉన్నత విద్యపై కీలక సమీక్ష నిర్వహించి, యూనివర్సిటీలకు యూనిఫైడ్ యాక్ట్, పరిశ్రమలతో అనుసంధానం, 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్లు వంటి అనేక సంస్కరణలకు ఆదేశాలు జారీ చేశారు. అధునాతన విద్యా విధానాలపై అధ్యయనం కోసం టీచర్లను సింగపూర్‌కు పంపనున్నారు. ఏపీలో స్కూల్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముఖ్యగమనిక.. ఈ ఏడాది కూడా మెగా పీటీఎంకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. డిసెంబర్ 5న మెగా పీటీఎం (మెగా పేరెంట్-టీచర్ మీటింగ్) నిర్వహించాలని అధికారులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై ఆయన సమీక్ష నిర్వహించి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలని ఆదేశించారు. ఐటీఐలు, యూనివర్సిటీలను పరిశ్రమలతో అనుసంధానం చేయాలని, ప్రాంగణ నియామ కాలను వందశాతం పెంచాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యలో ఉత్తీర్ణత శాతం పెంచాలని కూడా ఆయన ఆదేశించారు. నవంబర్ లోగా ఐటీఐలు, యూనివర్సిటీలను పరిశ్రమలతో అనుసంధానం చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూనివర్సిటీలు, ఐటీఐ, ట్రిపుల్ ఐటీలలో విద్యార్థులకు వందశాతం క్యాంపస్ ప్లేస్‌మెంట్లు జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. డీఈవో లు, ఎంఈవోలు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.

### హాజరు విధానంపై మంత్రి లోకేశ్ ఆదేశాలు

కాలేజీల్లో విద్యార్థుల హాజరు నమోదుకు ముఖ గుర్తింపు వ్యవస్థను ప్రవేశపెట్టాలని, వర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం క్యాంపస్ ప్లేస్‌మెంట్లు జరిగేలా చూడాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. మంత్రి వర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం, అలాగే వర్సిటీలు, ఐటీఐ, ట్రిపుల్ ఐటీల్లో క్యాంపస్ నియామకాలపై చర్చించారు. విద్యార్థుల హాజరును సులభతరం చేయడానికి ముఖ గుర్తింపు టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు. దీనివల్ల హాజరు నమోదు ప్రక్రియ వేగంగా, కచ్చితంగా జరుగుతుంది. అలాగే, అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల నిర్వహణకు ఒకే రకమైన చట్టాన్ని రూపొందించాలని సూచించారు. ఇది విశ్వవిద్యాలయాల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో మన విశ్వవిద్యాలయాలు మెరుగైన స్థానంలో నిలవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు.

### మంత్రి లోకేశ్ కీలక సూచనలు

ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడంపై కూడా దృష్టి సారించాలన్నారు. వృత్తివిద్య కోర్సులు చదువుతున్న విద్యార్థుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేట్ కళాశాలలకు అనుమతులు ఇచ్చే విషయంలో ఒక నిర్దిష్ట కాలపరిమితి ఉండాలని, తద్వారా పారదర్శకత పెరుగుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 406 జాబ్ మేళాల ద్వారా 78 వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని మంత్రి లోకేశ్ తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి మరిన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

### సింగపూర్‌కు ఏపీ టీచర్లు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెద్ద కంపెనీలతో కలిసి పనిచేయడం ద్వారా, రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో కలిసి పనిచేయాలని సూచించారు. అధునాతన విద్యా విధానాలపై అధ్యయనం చేయడానికి 78 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సింగపూర్‌కు పంపనున్నారు. ఈ నెల 27 నుంచి డిసెంబర్ 2 వరకు జరిగే ఈ పర్యటనలో అక్కడి పాఠశాలలు, బోధనా పద్ధతులు, తరగతి గది వాతావరణంపై వారు అధ్యయనం చేస్తారు. ఈ అధ్యయనం ఆధారంగా రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను ఎలా మెరుగుపరచాలో ఒక నివేదికను సమర్పించాలని మంత్రి ఆదేశించారు.

# ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి గుడ్‌న్యూస్.. కేజీ రూ.18 మాత్రమే, షాపుల్లో తీసుకోవచ్చు



అమరావతి : ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. పట్టణాల్లో గోధుమపిండి కిలో రూ.18కే. జనవరి 1 నుంచి పంపిణీ. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు. మొంథా తుఫాను బాధితులకు సాయం. స్మార్ట్ కార్డుల పంపిణీ దాదాపు పూర్తి. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ కీలక సంస్కరణలు చేపట్టింది. ఈ ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు. ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డులు ఉన్నవారికి శుభవార్త. రాష్ట్రంలో పట్టణాల్లోని రేషన్ షాపుల్లో గోధుమపిండి కిలో రూ.18 చొప్పున పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనవరి 1 నుంచి కేజీ గోధుమ పిండి కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకట్ట వేస్తున్నామన్నారు. కేవలం 5 నిమిషాల్లోనే పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసే అధికారం అధికారులకు ఉంటుందని తెలిపారు. దీపం 2 పథకం కింద మూడో విడత పంపిణీ నవంబర్ 30 వరకు కొనసాగుతుందని, మొంథా తుఫాను బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేశామని మంత్రి వివరించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ దాదాపు పూర్తయిందని, మిగిలిన వాటిని మనమిత్ర యాప్ ద్వారా అర్హులకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 2,39,169 కుటుంబాలకు మొంథా తుఫాను తర్వాత పౌరసరఫరాల శాఖ నిత్యావసర సరుకులు అందించామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. స్మార్ట్ కార్డుల పంపిణీలో 92 శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. మిగిలిన కార్డులను నెల చివరిలో వెనక్కి తీసుకుని, మనమిత్ర యాప్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి పరిశీలించి అందిస్తామన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో కీలక సంస్కరణలు చేపట్టామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ మార్పులు చేశామన్నారు. దళారుల ప్రమేయాన్ని తగ్గించి, రైతులకు న్యాయం జరిగేలా పరిస్థితులను మార్చేందుకు ప్రయత్నించామన్నారు. రైతులతో చర్చించి, వారి సమస్యలను అర్థం చేసుకుని, ఈ సంస్కరణలు అమలు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తేమ శాతం విషయంలో గతంలో పారదర్శకత లేకపోవడం వల్ల రైతులు నష్టపోయేవారని, ఇప్పుడు తీసుకువచ్చిన మార్పులతో వారికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, ఈ సంస్కరణలు దానిలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పటిష్టంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకోసం విస్తృతమైన యంత్రాంగాన్ని సిద్ధం చేశామని ఆయన వివరించారు. 4041 రైతు సేవా కేంద్రాలు, 3803 ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు తమ ధాన్యాన్ని సులభంగా అమ్ముకోవడానికి ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగడానికి 16,700 మంది సిబ్బందిని నియమించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి 6 కోట్ల గోనె సంచులను సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తద్వారా ధాన్యం నిల్వలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# టెన్త్ విద్యార్థులకు శుభవార్త చెప్పిన కేంద్రమంత్రి బండి సంజయ్.. 5 జిల్లాల కలెక్టర్లకు లేఖలు..!

పదో తరగతి విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ శుభవార్త చెప్పారు. ఈ ఏడాదికి సంబంధించి.. పరీక్ష ఫీజు కట్టలేని నిరుపేద విద్యార్థులకు అండగా నిలవడానికి ఈ ఏడాది వారి టెన్త్ పరీక్ష ఫీజును పూర్తిగా తానే చెల్లిస్తానని ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు.. ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ ఫీజు చెల్లింపునకు మొత్తం రూ. 15 లక్షలకు పైగా ఖర్చువుతుందని అంచనా వేస్తున్నారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన నియోజకవర్గ పరిధిలో ఉన్న టెన్త్ విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెప్పారు. పేద విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ఉండేందుకు బండి సంజయ్ కుమార్ చర్యలు చేపట్టారు. తన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులందరికీ టెన్త్ పరీక్ష ఫీజును తానే భరించడానికి ముందుకు వచ్చారు.అధికార వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 జిల్లాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి చదువుకుంటున్నారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో 4,847 మంది.. సిరిసిల్ల జిల్లాలో 4,059 మంది.. హన్మకొండ జిల్లాలో 1,133 మంది.. జగిత్యాల జిల్లాలో 1,135 మంది.. సిద్దిపేట జిల్లాలో 1,118 మంది ఉన్నారు. వీరందరి పరీక్ష ఫీజు మొత్తాన్ని చెల్లించడానికి రూ. 15 లక్షలకు పైగా ఖర్చువుతుందని అధికారులు అంచనా వేశారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎక్కువ మంది విద్యార్థులు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల నుంచే వస్తున్నారని.. వారి తల్లిదండ్రులు కూలీ పనులు చేసి జీవనం సాగిస్తున్నారని తెలుసుకున్న బండి సంజయ్ కుమార్.. వారి పిల్లలకు పరీక్ష ఫీజు చెల్లించడం కూడా భారంగా మారుతోందని గుర్తించారు. దీంతో ఆ మొత్తాన్ని తానే చెల్లించాలని బృహత్తర నిర్ణయం తీసుకున్నారు.తనకు వచ్చే వ్యక్తిగత వేతనం నుంచే వీరికి పరీక్ష ఫీజులు చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు నిధులు విడుదల చేసేందుకు వీలుగా ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆయన లేఖలు కూడా రాసి పంపించారు. పరీక్ష ఫీజు చెల్లించలేక ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా చూసేందుకు కేంద్రమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బండి సంజయ్ కుమార్ నిరుపేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో.. సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే దాదాపు 20 వేల మంది విద్యార్థులకు మోడీ గిఫ్ట్ పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను ఇప్పటికే బండి సంజయ్ పంపిణీ చేశారు. త్వరలోనే 9వ తరగతి విద్యార్థులకు కూడా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం ఆరంభంలో.. మోడీ కిట్స్ పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ వంటివి ఉచితంగా పంపిణీ చేయనున్నారు.

# తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్,,



హైదరాబాద్: తెలంగాణ-ఛత్తీస్‌గడ్ సరిహద్దుల్లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు నక్సల్స్ హతమయ్యారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో వందల మంది మావోయిస్టులు నేలకొరగగా.. చాలా మంది పలు రాష్ట్రాల పోలీసుల ముందు లొంగిపోతున్నారు. ఇక దేశంలో మావోయిస్ట్‌ల ఉనికి లేకుండా చేసేందుకు.. కేంద్ర ప్రభుత్వం భారీ ఆపరేషన్లు చేపడుతుండగా.. మరోవైపు.. ఇలాంటి ఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి.మావోయిస్ట్‌లకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే ఒకవైపు.. అగ్రనేతలు, కీలక నేతలు పోలీసుల ముందు లొంగిపోతుండగా.. మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ ఖగార్‌తో నక్సల్స్ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. అలాంటి తరుణంలో తాజాగా మరోసారి మావోయిస్ట్‌లకు పెద్ద షాక్ తగిలింది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు విడిచారు. ఈ క్రమంలోనే ఆ ప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు.. భారీ ఎత్తున సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని బీజాపూర్ జిల్లాలో బుధవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఈ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లాలోని అన్నారం-మరిమల అడవుల్లో మావోయిస్టులు ఉన్నారని వచ్చిన పక్కా సమాచారంతో ఆ ప్రాంతం మొత్తం భద్రతా బలగాలు బుధవారం గాలింపు చర్యలు చేపట్టారు. ఇక ఈ విషయం తెలుసుకున్న మావోయిస్ట్‌లు భద్రతా బలగాలను చుట్టుముట్టినట్టు తెలుస్తోంది.వారి కదలికలను గుర్తించి.. అలర్ట్ అయిన భద్రతా బలగాలు.. మావోయిస్టులను గుర్తించగా.. వారు కాల్పులు జరిపారు. దీంతో వెంటనే స్పందించిన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగడంతో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ కాల్పుల్లో సుమారు ఇప్పటివరకు ముగ్గురు మావోయిస్టులు మృతి చెందినట్టు తెలుస్తోంది. అదే సమయంలో ఘటనా స్థలంలో భారీ మొత్తంలో ఆయుధ సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇంకా ఎవరైనా మావోయిస్టులు ఉన్నారా అనేది తేల్చేందుకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. అయితే అధికారులు మాత్రం ఈ ఎన్‌కౌంటర్ గురించి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయకపోవడం గమనార్హం.2026 మార్చి నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా అంతమొందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పలుమార్లు ప్రకటనలు చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి.. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా సంయుక్తంగా నక్సలిజానికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారాలను చేపడుతున్నాయి. మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి.. సమర్పణ మరియు పునరావాస విధానం 2025, నియాద్ నెల్లా నార్ యోజన వంటి పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాలకు ఆకర్షితులైన చాలామంది నక్సల్స్.. ఇప్పటికే లొంగిపోయి.. సాధారణ జీవితం గడుపుతున్నారు.

# హైదరాబాద్ శివారులో ప్లాట్ కొనాలనుకుంటున్నారా.. మంచి ఛాన్స్.. గజం రూ.20వేలు

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఇళ్ల స్థలాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే నగరంలో గజం స్థలం ధర లక్షల రూపాయలు పలుకుతోంది. ఈక్రమంలో సామాన్యులకు శుభవార్త చెప్పారు అధికారులు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్.. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తక్కువ ధరకే ప్లాట్లను వేలం వేయడానికి ముందుకు వచ్చింది. చదరపు గజం స్థలం ధర కేవలం రూ.20 వేల నుంచే ప్రారంభం కానుంది. ఈ నెల 17, 18 తేదీల్లో ఈ వేలం నిర్వహించబోతున్నారు. సొంతింటి స్థలం కొనుక్కోవాలని భావించే వారికి ఇది మంచి ఛాన్స్ అంటున్నారు.ప్రస్తుతం భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. రానున్న రోజుల్లో ఇవి మరింత పెరుగుతాయి తప్ప.. తగ్గే అవకాశం అసలు లేదు. అందుకే మన పెద్దలు భూమిని నమ్ముకున్న వాళ్లు మోసపోరని చెబుతారు. ఇక హైదరాబాద్ మహానగరంలో భూముల ధరల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. మంచి డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో గజం ధర లక్షల రూపాయలు పలుకుతుంది. రానున్న రోజుల్లో ఈ ధరలు మరింత పెరుగుతాయి తప్ప దిగి వచ్చేందుకు అవకాశమే లేదంటున్నారు రియల్ ఎస్టేట్ నిపుణులు. అందుకే చాలా మంది అప్పు చేసైనా సరే నగరంలో ఇంటి స్థలం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మరి మీరు కూడా నగరంలో ఇంటి స్థలం



కొనాలని భావిస్తున్నారా.. అయితే ఇది మీకోసమే. .హైదరాబాద్ నగర శివారులో.. సొంత ఇంటి కోసం స్థలం కొనాలనుకునేవారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలానికి సిద్ధం అయ్యింది. రూ.20 వేల నుంచే గజం స్థలం ప్రారంభ రేటుగా నిర్ణయించింది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో త్వరలోనే రెండు జిల్లాల్లో ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలానికి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇక ఆ రెండు జిల్లాలు ఏవంటే.. రంగారెడ్డి, మేడ్చల్. ఆర్ఆర్ జిల్లాలో రెండు చోట్ల, మేడ్చల్ జిల్లాలో ఒకచోట మొత్తం 3 కీలక ప్రాంతాల్లో ఇప్పటికే అభివృద్ధి చేసిన ఓపెన్ ప్లాట్లను బహిరంగ వేలం వేసేందుకు రాజీవ్ స్వగృహ ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని తొర్రూర్, కుర్మల్‌గూడ ప్రాంతాలతో పాటు.. మేడ్చల్ జిల్లాలోని బహదూర్‌పల్లిలోని వెంచర్లలో ఉన్న ప్లాట్లను ఈ -వేలం ద్వారా అమ్మేందుకు రాజీవ్ స్వగృహ రెడీ అయ్యింది.ఈ నెల అనగా నవంబర్ 17, 18 తేదీల్లో వేలం ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇక చదరపు గజానికి రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ప్రారంభ ధరగా నిర్ణయించారు. ప్లాట్లు కొనాలని ఆసక్తి ఉన్నవారు.. నవంబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ప్రభుత్వం నిర్ణయించిన ఈఎండీ (ధరావతు) చెల్లించి వేలంలో పాల్గొనాలని అధికారులు సూచించారు. తొర్రూర్ లో125, బహదూర్ పల్లిలో 13, కుర్మల్‌గూడలో 25 మొత్తం 163 ప్లాట్లు వేలం వేయనున్నారు.ప్లాట్ల సైజులు, ధర, వేలం స్థలం వంటి వివరాలు తెలుసుకునేందుకు, అలానే పూర్తి వివరాల కోసం ఆసక్తి ఉన్నవారు www.swagruha.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని అధికారులు తెలిపారు. అలానే ఈ ఈవేలానికి సంబంధించి ఇతర వివరాల కోసం బహదూర్ పల్లి%-% 7993455802, తొర్రూరు%-% 8121022230, 9959053583, కుర్మల్ గూడ%-% 7993455784 ప్రాంతాలకు సంబంధించి ఈ నంబర్లను కూడా సంప్రదించవచ్చని అధికారులు సూచించారు.

# ఒకే నెలలో ఏడుసార్లు పాముకాటు.. జగిత్యాల యువకుడికి వింత పరిస్థితి, నిజంగా పాములు పగబడతాయా?

హైదరాబాద్: జగిత్యాల జిల్లా బొంకూరు గ్రామానికి చెందిన డ్రైవర్ ఐతం శ్రీకాంత్ ఒకే నెలలో ఏడుసార్లు పాముకాటుకు గురై ప్రాణాపాయం లేకుండా బయటపడ్డాడు. స్థానికులు పాము పగబట్టిందని చర్చించుకుంటుండగా.. నిపుణులు మాత్రం ఇది అపోహ అని, ఆ ప్రాంతంలో పాముల సంచారం ఎక్కువగా ఉండటమే కారణమని వివరిస్తున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బొంకూరు గ్రామంలో అసాధారణమైన, ఆశ్చర్యకరమైన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన డ్రైవర్ ఐతం శ్రీకాంత్ అనే యువకుడు ఒకే నెల వ్యవధిలో ఏకంగా ఏడు సార్లు పాముకాటుకు గురై ప్రతిసారీ ఎలాంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా బయటపడ్డాడు. శ్రీకాంత్ తన ఇంటి పరిసరాల్లోనే ఈ పాముకాట్లకు గురయ్యాడు. పాము కాటు వేసిన ప్రతిసారి వెంటనే అప్రమత్తమై హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స తీసుకోవడం, కోలుకున్న తర్వాత ఇంటికి రావడం అలవాటుగా మారింది. అయితే నెల రోజుల్లో ఏడుసార్లు ఒకే వ్యక్తికి పాముకాటు వేయడం అనేది స్థానికుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆశ్చర్యపోతూ.. పాము పగబట్టి ఉంటుందని.. అందుకే ఇన్నిసార్లు కాటేసిందని చర్చించుకుంటున్నారు. అయితే పాములు పగబడతాయనేది కేవలం ఒక అపోహ మాత్రమేనని శాస్త్రీయంగా నిరూపించబలేదని నిపుణులు చేబుతున్నారు. సినిమా కథలు, పురాణ గాథలలో మాత్రమే పాములు పగబట్టినట్లుగా చూపించినప్పటికీ.. వాస్తవానికి పాములకు పగ తీర్చుకునేంతగా మెదడు అభివృద్ధి చెందలేదని అంటున్నారు. పాములు మనుషుల్లాగా లేదా కొన్ని జంతువుల్లాగా ఒక వ్యక్తి ముఖాన్ని లేదా సంఘటనను గుర్తుంచుకునేంత సంక్లిష్టమైన మెదడు నిర్మాణం కలిగి ఉండవని చెబుతున్నారు. కాబట్టి, వాటికి 'పగ' లేదా 'ప్రతీకారం' వంటి భావోద్వేగాలు ఉండవని అంటున్నారు. పాములు మనుషులను తరుముకుంటూ వచ్చి కరిచే లక్షణాన్ని కలిగి ఉండవని.. అవి ప్రమాదంలో ఉన్నాయని భావించినప్పుడు, లేదా పొరపాటున వాటిపై మనిషి అడుగు వేసినప్పుడు తమను తాము రక్షించుకోవడానికి మాత్రమే కాటు వేస్తాయని చెబుతున్నారు.ఒక వ్యక్తి పదేపదే పాముకాటుకు గురవుతుంటే.. దానికి కారణం పాము పగబట్టడం కాదని.. బదులుగా ఆ వ్యక్తి నివసించే ప్రాంతం, పని చేసే ప్రదేశంలో పాముల సంచారం ఎక్కువగా ఉండటం, ఒకే ప్రాంతంలో అనేక పాములు ఉండటం, లేదా ఆ వ్యక్తి పాములకు దగ్గరయ్యే పరిస్థితులు తరచూ ఏర్పడటం ప్రధాన కారణాలు కావచ్చునని వెల్లడిస్తున్నారు. శ్రీకాంత్ విషయంలో కూడా అదే జరిగి ఉండొచ్చునని అంటున్నారు. అతను



నివసించే ఇంటి పరిసరాల్లోనే పాముల సంచారం అధికంగా ఉండటం, లేదా పడుకునే, తిరిగే ప్రాంతంలో పాములు తరచూ తారసపడటం వల్లనే ఇలా పదే పదే పాము కాట్లకు గురై ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఏదేమైనా.. ఒకే నెలలో ఏడుసార్లు కాటు వేసినా ప్రాణాపాయం నుంచి బయటపడిన శ్రీకాంత్ అదృష్టవంతుడేనని చెప్పాలి.

# టెన్త్ విద్యార్థులకు శుభవార్త చెప్పిన కేంద్రమంత్రి బండి సంజయ్.. 5 జిల్లాల కలెక్టర్లకు లేఖలు..!

హైదరాబాద్: పదో తరగతి విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ శుభవార్త చెప్పారు. ఈ ఏడాదికి సంబంధించి.. పరీక్ష ఫీజు కట్టలేని నిరుపేద విద్యార్థులకు అండగా నిలవడానికి ఈ ఏడాది వారి టెన్త్ పరీక్ష ఫీజును పూర్తిగా తానే చెల్లిస్తానని ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు.. ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ ఫీజు చెల్లింపునకు మొత్తం రూ. 15 లక్షలకు పైగా ఖర్చువుతుందని అంచనా వేస్తున్నారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన నియోజకవర్గ పరిధిలో ఉన్న టెన్త్ విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెప్పారు. పేద విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ఉండేందుకు బండి సంజయ్ కుమార్ చర్యలు చేపట్టారు. తన నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులందరికీ టెన్త్ పరీక్ష ఫీజును తానే భరించడానికి ముందుకు వచ్చారు.అధికార వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 జిల్లాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి చదువుకుంటున్నారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో 4,847 మంది.. సిరిసిల్ల జిల్లాలో 4,059 మంది.. హన్మకొండ జిల్లాలో 1,133 మంది.. జగిత్యాల జిల్లాలో 1,135 మంది.. సిద్దిపేట జిల్లాలో 1,118 మంది ఉన్నారు. వీరందరి పరీక్ష ఫీజు మొత్తాన్ని చెల్లించడానికి రూ. 15 లక్షలకు పైగా ఖర్చువుతుందని అధికారులు అంచనా వేశారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎక్కువ మంది విద్యార్థులు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల నుంచే వస్తున్నారని.. వారి తల్లిదండ్రులు కూలీ పనులు చేసి జీవనం సాగిస్తున్నారని తెలుసుకున్న బండి సంజయ్ కుమార్.. వారి పిల్లలకు పరీక్ష ఫీజు చెల్లించడం కూడా భారంగా మారుతోందని గుర్తించారు. దీంతో ఆ మొత్తాన్ని తానే చెల్లించాలని బృహత్తర నిర్ణయం తీసుకున్నారు. తనకు వచ్చే వ్యక్తిగత వేతనం నుంచే వీరికి పరీక్ష ఫీజులు చెల్లించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు నిధులు విడుదల చేసేందుకు వీలుగా ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆయన లేఖలు కూడా రాసి పంపించారు. పరీక్ష ఫీజు చెల్లించలేక ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా చూసేందుకు కేంద్రమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి బండి సంజయ్ కుమార్ నిరుపేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో.. సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే దాదాపు 20 వేల మంది విద్యార్థులకు మోడీ గిఫ్ట్ పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను ఇప్పటికే బండి సంజయ్ పంపిణీ చేశారు. త్వరలోనే 9వ తరగతి విద్యార్థులకు కూడా సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం ఆరంభంలో.. మోడీ కిట్స్ పేరుతో విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్‌బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ వంటివి ఉచితంగా పంపిణీ చేయనున్నారు.

# 'ఈ చీమలతో బ్రతకటం నావల్ల కాదు..' చీమల భయంతో వివాహిత సూసైడ్

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లాలో చీమలంటే భయంతో (మైర్మెకోఫోబియా) ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. 25 ఏళ్ల మనీషా, చీమల భయం భరించలేక, సూసైడ్ నోట్ రాసి ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటన ఫోబియాల తీవ్రతను, మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను మరోసారి తెలియజేసింది. ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కొందరికి ఎత్తైన భవనాలు చూస్తే భయం.. ఇంకొందరికి లోతైన బావులను చూస్తే భయం.. మరికొందరికి చీకటి చూస్తే భయం.. ఇలా చాలా మంది కొన్ని కొన్ని వస్తువులను, ప్రాంతాలను, జంతువులను చూస్తే భయంతో వణికిపోతుంటారు. ఆ క్షణంలో వారు ఏం చేస్తారో కూడా అర్థం కాదు. స్పృహతప్పి పడిపోవటం, కొన్నిసార్లు ప్రాణాలు కోల్పోవటం కూడా జరుగుతుంది. తాజాగా.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకరమైన ఘటన చోటు చేసుకుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శర్వా హోమ్స్‌కు చెందిన మనీషా (25) అనే వివాహిత.. చీమల ఫోబియా కారణంగా ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మనీషా కొంతకాలంగా చీమల ఫోబియాతో బాధపడుతోంది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రిలో చూపించినా ఫలితం లేకపోయింది. ఈనెల 4వ తేదీన సాయంత్రం భర్త శ్రీకాంత్ ఆఫీసుకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి.. బెడ్‌రూమ్ తలుపు లోపల గడియ పెట్టి ఉంది. స్థానికుల సహాయంతో తలుపులు తెరిచి చూడగా.. మనీషా చీరతో ఉరి వేసుకుని కనిపించింది.



పోలీసులు గదిని పరిశీలించగా.. అక్కడ ఒక నోట్‌బుక్‌లో మృతురాలు రాసిన సూసైడ్ నోట్ లభించింది. అందులో, 'శ్రీ.. ఐయాం సారీ.. ఈ చీమలతో బ్రతకడం నావల్ల కావట్లేదు... కూతురు అన్వి జాగ్రత్త.. అన్నవరం, తిరుపతి, ఎల్లమ్మ మొక్కులు తీర్చండి' అని రాసి ఉంది. ఈ సూసైడ్ నోట్ ఆమె ఫోబియా తీవ్రతను, మానసిక క్షోభను తెలియజేస్తుంది. సమాచారం అందుకున్న అమీన్‌పూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**చీమల ఫోబియా అంటే..?**

నిజానికి, చీమలంటే భయం అనేది కేవలం మానసిక ఆందోళన మాత్రమే కాదు, అదొక క్లినికల్ ఫోబియా. చీమల ఫోబియాను శాస్త్రీయ భాషలో మైర్మెకోఫోబియా అని అంటారు. మైర్మెకోఫోబియా అనేది చీమల పట్ల లేదా చీమలు కుట్టడం పట్ల విపరీతమైన భయం కలిగి ఉండటం. ఈ భయం చీమలను చూసినప్పుడు మాత్రమే కాకుండా.. వాటి గురించి ఆలోచించినప్పుడు లేదా వాటి గురించి మాట్లాడినప్పుడు కూడా తలెత్తవచ్చునని మానసిక నిపుణులు చెబుతున్నారు. మైర్మెకోఫోబియాతో బాధపడేవారు గుండె వేగంగా కొట్టుకోవడం, విపరీతమైన చెమట పట్టడం, వణుకు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అదుపు కోల్పోతామనే భయం వంటి తీవ్రమైన పానిక్ అటాక్ లక్షణాలను అనుభవిస్తారు. దాని ద్వారా కలిగే తీవ్రమైన మానసిక వేదన, ఒంటరితనం, జీవిత నాణ్యత తగ్గడం వంటి అంశాలు తీవ్ర డిప్రెషన్‌కు దారి తీస్తాయి. ఒక వ్యక్తికి రోజూ ఎదురయ్యే వస్తువు పట్ల విపరీతమైన భయం ఉంటే.. వారు నిరంతరం ఆందోళనలో గడుపుతారు. ఫోబియా తీవ్రతరం అయినప్పుడు.. ఆ వ్యక్తి ఈ నిరంతర భయం నుంచి బయటపడటానికి ఆత్మహత్యే ఏకైక మార్గమని భావించే ప్రమాదం ఉంది. మనీషా విషయంలో కూడా.. తన భయం ఆమెను జీవించడానికి వీలు లేని విధంగా బాధించినట్లుగా తెలియజేస్తుందని అంటున్నారు. మానసిక ఆరోగ్యం, ఫోబియాలకు చికిత్స ఎంత అవసరమో ఈ విషాదకర ఘటన మరోసారి గుర్తు చేసింది.

# Delhi Air Pollution: AQI Remains in 'Poor' Category, Area-Wise Levels Reported




Delhi's air quality continues to stay in the "poor" category, though slight improvement was observed on Thursday due to favorable wind conditions dispersing pollutants. The Air Quality Index (AQI) at ITO was recorded at 287, while dense smog lingered over areas like Dhaula Kuan, according to Central Pollution Control Board (CPCB) data. Earlier, AQI levels were 291 on Tuesday and 309 on Monday.Levels of key pollutants PM10 and PM2.5 showed a decline, with PM10 measured at 175.2 µg/m³, down from 260 µg/m³ the previous day, and PM2.5 at 85.5 µg/m³, compared to 128.2 µg/m³ on Tuesday. Out of 38 monitoring stations, 28 reported air quality in the "very poor" category with readings above 300, as per the CPCB's Sameer app.Vehicular emissions contributed 16.8% to overall pollution, while other unidentified sources accounted for 44% of PM2.5 levels, according to the Decision Support System (DSS). Satellite data showed 94 stubble-burning cases in Punjab, 13 in Haryana, and 74 in Uttar Pradesh on Wednesday.The Air Quality Early Warning System for Delhi predicted that wind speeds would drop below 10 kmph from the northwest in the evening and night on Wednesday, likely keeping air quality in the "very poor" category between November 6 and 8.Ramaphosa Dares to Bet Trump -'No Genocide': Shocking LIVE Evidence Leave Him Silent in Front of AllWesterly winds of up to 15 kmph prevailed over the city in the last 24 hours, helping disperse pollutants, the India Meteorological Department (IMD) said. Since Diwali, Delhi's air quality has fluctuated between "poor" and "very poor", occasionally reaching the "severe" category.The maximum temperature on Wednesday was 30.4°C, 1.6°C above the seasonal average, and the minimum was 18.4°C. IMD forecasts mainly clear skies for Thursday, with temperatures likely ranging between 32°C and 18°C.

# With Afghanistan Set To Resume In Turkey



Ahead of next round of peace talks between Islamabad and Taliban in Turkey today, Pakistan's Defence Minister Khawaja Asif has issued a strong warning to Afghanistan that failure to reach a breakthrough would force Islamabad into direct military confrontation with the Taliban.Speaking to Geo TV ahead of the third round of talks, Asif stated, "If the negotiations fail, the situation will deteriorate further. We have our options. Considering how we are being targeted, we may respond in the same manner."A Taliban security personnel stands guard along a road near the Ghulam Khan zero-point border crossing between Afghanistan and Pakistan in Gurbuz district in the southeast of Khost province on October 20, 2025. Photo credit: AFPThe Pakistani delegation, led by Inter-Services Intelligence (ISI) chief Lt. Gen. Asim Malik, is expected to meet with Afghanistan's interim intelligence head Abdul Haq Wasiq in Istanbul. The renewed dialogue, facilitated by Türkiye and supported by regional allies, aims to stabilize the fragile ceasefire brokered on October 19 following deadly border clashes.It has to be noted that the earlier rounds held in Doha and Istanbul had failed to yield progress, with both sides trading accusations over cross-border militant activity. Islamabad has repeatedly urged Kabul to take decisive action against the Tehreek-e-Taliban Pakistan (TTP), which it claims is operating from Afghan territory. The October 9 explosions in Kabul, which the Taliban government blamed on Pakistan, triggered a retaliatory offensive along the border. The ensuing violence claimed over 70 lives, including civilians, and left hundreds wounded.While a tenuous calm currently holds, Pakistani officials insist that lasting peace hinges on Kabul's commitment to curbing cross-border terrorism. "Pakistan's stance has been clear - support for terrorism must end," Information Minister Attaullah Tarar said last week.Adding to the diplomatic strain, Islamabad has accused the Taliban government of aligning with India, citing recent engagements between New Delhi and Afghan officials. Defence Minister Asif described Kabul's posture as "treacherous and barbaric patronisation of Indian-sponsored terrorism."The talks in Istanbul are seen as a critical juncture in efforts to prevent further escalation and restore stability along the 2,600-kilometre frontier shared by the two nations.

# Trump adds new details to rejected India-Pakistan truce claim



US President Donald Trump has once again reiterated his claim that India and Pakistan came to a truce after his intervention. Speaking at an event in Miami, Florida on Wednesday, the Republican leader said his threats of cutting trade is what made New Delhi and Islamabad stop fighting."You know, I was in the midst of a trade deal with both of them (India and Pakistan), and then I read on the front page of a certain newspaper... I heard they were going to war," PTI news agency quoted Trump as saying, adding that a total of eight planes had been shot down during the military conflict. His previous claim stood at seven."I said, this is war, and they are going at it. And they are two nuclear nations. I said, 'I'm not going to make any trade deals with you guys unless you agree to peace," Trump said, adding that his statement took both India and Pakistan by shock."The two nations said 'No way. This has nothing to do...' I said, 'It has everything to do. You are nuclear powers. I'm not trading with you. We're not making any deals with you if you're at war with each other'."As per the claim made by Trump, this conversation with India and Pakistan took play on May 9. On May 10, 2025, both India and Pakistan announced they had come to a ceasefire understanding and would stop all fighting."A day later, I get a call saying, 'We made peace'. They stopped. I said, 'Thank you. Let's do trade'. Isn't that great? Tariffs did that… Without tariffs, that would have never happened," Trump said amid applause.In Trump's tariff announcement, India was slapped with a 25 percent tariff as a response for having "the highest tariffs on US goods." However, as Trump eyes to end the Ukraine war, the US president announced an additional 25 percent tariff on India.This extra levy, which took the tariffs on India to 50 percent, came as a penalty for New Delhi's purchase of Russian oil and its participation in the BRICS bloc, which, as per Trump, is allowing anti-American policies to take shape.Time and again, India has rejected the claim that Trump was responsible for the ceasefire. During the G7 Summit in Canada earlier this year, Prime Minister Narendra Modi rejected Trump's claim.PM Modi told "President Trump clearly that during this period, there was no talk at any stage on subjects like India-U.S. trade deal or US mediation between India and Pakistan," said Indian Foreign Secretary Vikram Misri said in a press statement.India and Pakistan's military conflict escalated after New Delhi launched a tri-service strike called 'Operation Sindoor'. Sindoor targeted various terror camps across Pakistan and Pakistan-occupied Kashmir.This Indian military operation came after 26 tourists were killed in a terror attack in Jammu and Kashmir's Pahalgam earlier this year in April.

# Massive Global Layoffs: Is AI The Real Reason?

Several global companies have been firing their workforce in the recent past. This is primarily to change with the growing demands of the current market. It turns out to be that AI is also one of the crucial factors behind this layoff operations.Artificial intelligence is often blamed for the rising wave of global layoffs, but a closer look shows that the real causes are more complex.Many companies use AI as a convenient explanation while the underlying reasons are financial pressures, slow business growth, and investor expectations. The scale of job losses being attributed to automation does not match the current level of AI adoption in most industries.In reality, much of the restructuring involves merging roles, outsourcing to cheaper labor markets, or cutting redundant departments rather than replacing workers with machines.AI is certainly transforming workflows, but its impact is still limited to enhancing efficien-




cy rather than eliminating massive sections of the workforce.The broader issue lies in how businesses are strategically managing their costs. By framing layoffs as part of an AI-driven transformation, companies maintain a modern and innovative image while diverting attention from economic weaknesses.The real driving force behind most job cuts today is corporate restructuring and profit optimization, not technological advancement. AI's role, though growing, remains secondary to human decision-making in shaping the employment landscape.

## Drunk Canadian Attacks Indian Man!



The number of hate crimes against the Indian community in the abroad countries has been on a constant rise. In this context, we have a shocking video of a Canadian man assaulting an Indian individual is now going viral.A disturbing video from Toronto has gone viral, showing a drunk Canadian man assaulting an Indian man at a café, allegedly accusing him of "acting superior."The incident reportedly took place at a Tim Hortons outlet, where the visibly intoxicated attacker, wearing a Toronto Blue Jays jacket, began hurling verbal abuse at the Indian man. In the clip, the aggressor drops his phone, which the Indian man politely picks up.Instead of calming down, the attacker grabs him by the collar, pushes him, and continues shouting racial remarks. The Indian-origin man is seen maintaining composure and trying to defuse the situation, avoiding any physical retaliation.Onlookers filmed the entire episode, and the footage quickly spread online, sparking outrage among social media users and immigrant communities. Many condemned the assault as a clear case of xenophobia and demanded strict action.Reports say local police have not yet issued an official statement or confirmed if charges have been filed. However, the video has reignited debates about rising anti-immigrant sentiment in Canada. Community members have urged authorities to take such hate-driven incidents seriously to ensure the safety and dignity of immigrants living in the country.

## Green Card Interview Confusion Continues!

The Donald Trump administration in the United States has made immigration policies, a living hell for the Indian community. There is a lot of confusion associated with the visa policies and related activities.A recent case has caused confusion among Green Card applicants in the US. After completing the interview and submitting the required medical examination form (I-693), an applicant unexpectedly received a Request for Evidence asking for the same form again.The applicant was puzzled since the document had already been submitted in person at the interview.Experts quoted in the report explained that USCIS requires the I-693 form to be submitted in a sealed envelope provided by a civil surgeon. If it is uploaded online or sent unsealed, it may be considered invalid, leading to a repeated RFE.Some immigration attorneys believe such requests often result from administrative errors or misplaced paperwork at USCIS offices rather than an issue with the applicant's file.The article also mentioned that the applicant's second interview was scheduled and then canceled, adding to the confusion. Experts advised applicants facing similar situations to carefully read the RFE, ensure timely submission of the requested form in the proper sealed format, and keep copies of all documents submitted.

## Flash: Indian Origin Zohran Wins NY Mayor Post!



The Donald Trump administration in the United States has been going particularly hard against the Indian immigration population. But in what could be considered a major reform against the Trump administration? It is now being established that Zohran Mamdani has won the New York Mayor election.Zohran Mamdani, a 34-year-old state lawmaker from Queens, will be the 111th mayor of New York. He will be the first Muslim to ever lead the city, as well as its first South Asian mayor and the youngest mayor in more than a century.This news was officially confirmed a short while back as thus extremely talented lawmaker has now been appointed as the mayor of the New York City after a historical collection campaign.The most challenging part for this young politician wants to come up against the United States president Donald Trump, who labelled him as an extreme left and called him a threat to the society.Despite the challenging situation, it needs to be said that Zohran has made everyone proud, proud by still winning the election comprehensively and giving a resounding feedback to Donald Trump. he is an Indian origin man as his mother is reportedly from Punjab.In the most stunning moment of NYC Mayor-elect Zohran Mamdani's acceptance speech, he directly calls out Trump, saying "Donald Trump, since I know you're watching, I have four words for you: Turn the volume up."

## U.S. Election: Danger Bells For Donald Trump?

United States president of Donald Trump has been taking several radical decisions which have been inviting polar reactions from the common public. Now the electoral trends in the ongoing election campaign here has been painting a different picture.The latest U.S. elections have delivered a sweeping victory for Democrats, signaling a major political shift ahead of 2026. In key races, Zohran Mamdani triumphed as New York City's new Mayor, reflecting the growing strength of progressive movements in urban centers.In New Jersey, Mikie Sherrill's win for Governor highlights Democrats' continued hold over suburban moderates, while Abigail Spanberger made history as Virginia's first female Governor, showing a voter preference for pragmatic leadership over divisive rhetoric. Jay Jones's victory as Virginia's Attorney General further cements the party's resurgence in the South.Beyond these wins, Democrats secured structural advantages, California approved a new House map favoring their candidates, and Pennsylvania retained its Democratic Supreme Court majority. Together, these developments fortify the party's legal and electoral standing for upcoming national contests.This Democratic wave sends a clear warning to Republicans, particularly those aligned with Donald Trump. Voters



appear weary of political chaos and are leaning toward stability, inclusiveness, and competent governance.The research of the Democratic party have become a warning sign for Donald Trump as it appears that the common public is heavily siding with the democrats now.

## Indian Dominance In US Elections: What's Up?


The dominance of the Indian community in the United States has been reaching new heights. Witnessing something like this again now in the ongoing local election in the country.Zohran Mamdani created history by winning the 2025 New York City mayoral election, becoming the first Muslim and Indian-origin leader to hold this position.Representing the Democratic Party, Mamdani, known for his progressive stance, defeated strong contenders including former governor Andrew Cuomo, who contested as an independent, and Republican candidate Curtis Sliwa.He secured around 50.4 percent of the votes, compared to Cuomo's 41.6 percent, marking a decisive victory in one of America's most-




watched political battles.Born in Uganda to Indian parents and raised in New York, Mamdani has been recognized for his advocacy on social justice, affordable housing, and immigrant rights. His election represents a major shift in New York's political landscape, reflecting the city's growing diversity and the power of grassroots movements. Mamdani's victory speech emphasized unity, equality, and hope for working-class communities.Alongside him, two other Indian-origin leaders also achieved notable wins in U.S. elections, highlighting the rising influence of the Indian diaspora in American politics.Mamdani will officially assume office on January 1, 2026, ushering in a new era of inclusive leadership that resonates deeply with New York's multicultural identity and progressive vision for the future.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# ధోని ఐపీఎల్ రిటైర్మెంట్‌పై సీఎస్కే సీఈఓ సంచలనం!



2026 ఐపీఎల్‌కు ముందు ఎంఎస్ ధోని భవిష్యత్తు గురించి మరోసారి పెద్ద ఎత్తున ఊహాగానాలు మొదలయ్యాయి. 2020లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నప్పటి నుంచి ప్రతి సీజన్‌లో మాదిరిగానే 2026 వేలం, ఆటగాళ్ల రిటెన్షన్, విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాకు ముందు ఎంఎస్ ధోని మళ్లీ సీఎస్కే(చెన్నై సూపర్ కింగ్స్) తరఫున ఆడతాడా లేదా అనే ప్రశ్న తలెత్తింది. ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ సీఈవో 19వ సీజన్ ప్లాన్ గురించి కీలక విషయాలు వెల్లడించారు.ప్రస్తుతం 44 ఏళ్ల వయస్సుతో ఎంఎస్ ధోని లీగ్?లో అత్యంత పెద్ద వయస్కుడిగా నిలిచాడు. లీగ్‌లో ఆడిన వారిలో మూడో అత్యంత పెద్ద వయస్కుడిగా ఉన్నాడు. గత సీజన్‌లో సీఎస్కే జట్టు పేలవమైన ఓటముల తర్వాత ధోని తిరిగి వస్తాడా అనే దానిపై ఉత్కంఠ పెరిగింది. రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ సీజన్ మధ్యలో గాయం కారణంగా దూరమవ్వడంతో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సీఎస్కే చరిత్రలో మొదటిసారిగా పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. దీనికి చాలా వరకు ధోని నాయకత్వం వహించాడు.ఫ్రాంఛైజీ రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను ప్రకటించడానికి కేవలం 10 రోజులు మాత్రమే మిగిలి ఉండగా.. సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథ్ ఎంఎస్ ధోని గురించి కీలక విషయాలను ధ్రువీకరించారు. ధోని రిటైర్ కావాలని నిర్ణయించుకుంటే.. ఆయన విడుదల చేసిన ఆటగాళ్ల జాబితాలో ఉంటాడనడంలో సందేహం లేదు. ఎందుకంటే ఫ్రాంఛైజీ సాలరీ క్యాప్‌ను ఖాళీ చేసి, ఆయనకు ప్రత్యామ్నాయాన్ని కనుగొనడానికి తమ వేలం పర్స్‌కు జోడించుకోవాలనుకుంటుంది. అయితే విశ్వనాథ్ ధోని 2026 ఐపీఎల్ ఆడతాడని ధ్రువీకరించారు. ప్రొవోక్ లైఫ్‌స్టైల్‌తో వారి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో జరిగిన ఓ సంభాషణలో.. ఒక పిల్లవాడు సీఎస్కే సీఈఓను 'ధోని రిటైర్ అవుతాడా?' అని అడిగాడు. దానికి ఆయన.. 'లేదు, ధోని ఈ ఐపీఎల్‌కు రిటైర్ కావడం లేదు' అని సమాధానం ఇచ్చారు. ఇంతలో ధోని ఎప్పుడు రిటైర్ అవుతాడని అడిగిన మరొక ప్రశ్నకు ఆయన.. 'నేను ఆయన్ను అడిగి మీకు తిరిగి తెలియజేస్తాను' అని బదులి చ్చారు.ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2025 ముగిసిన అనంతరం తన మనసులోని మాటను బయటపెట్టిన సంగతి తెలిసిందే. తన శరీరం ఎలా సహకరిస్తుందనే దానిపై ఆధారపడి నిర్ణయం తీసుకుంటానని ఆయన అప్పుడు చెప్పారు. సీఎస్కే సీజన్ చివరి మ్యాచ్ తర్వాత ధోని ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ఎంఎస్ ధోని తన భవిష్యత్తు గురించి మౌనంగా ఉన్నారు. హర్షా భోగ్లేతో జరిగిన సంభాషణలో ధోని ఇలా అన్నాడు: "అది పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. మళ్లీ అదే చెబుతాను – నిర్ణయం తీసుకోవడానికి నాకు నాలుగు లేదా ఐదు నెలలు సమయం ఉంది. ఏమి చేయాలి అనే దాని గురించి నిర్ణయం తీసుకోవ డానికి తొందరేమీ లేదు. నేను అయిపోయాను అని చెప్పడం లేదు, అదే సమ యంలో నేను తిరిగి వస్తున్నానని కూడా చెప్పడం లేదు." అని ధోని అన్నారు.

# షమీకి మళ్లీ నిరాశే.. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ ఆడే భారత జట్టు ఇదే!

టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్న స్టార్ పేసర్ మహమ్మద్ షమీకి మరోసారి నిరాశే ఎదురైంది. గాయం నుంచి కోలుకొని ఫిట్‌నెస్ నిరూపించుకున్నా.. సెలెక్టర్లు పట్టించుకోలేదు. సొంతగడ్డపై సౌతాఫ్రికాతో నవంబర్ 14 నుంచి ప్రారంభమయ్యే రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును అజిత్ అగార్కర్ సారథ్యంలో సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌లు ఆడిన భారత జట్టులో రెండే మార్పులు జరిగాయి.ఇంగ్లండ్ పర్యటనలో గాయపడి జట్టుకు దూరమైన టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ రీఎంట్రీ ఇవ్వగా.. నారయణ్ జగదీషన్‌పై వేటు పడింది. సౌతాఫ్రికా–ఏతో జరిగిన అనధికార టెస్ట్‌ల్లో పంత్ సత్తా చాటాడు. రంజీ ట్రోఫీలో బెంగాల్ తరఫున 15 వికెట్లు పడగొట్టినా 35 ఏళ్ల షమీకి సెలెక్టర్లు అవకాశం ఇవ్వలేదు. తద్వారా సీనియర్లు అవసరం లేదనే సందేశాన్ని ఇచ్చింది.ఇంగ్లండ్ పర్యటనలో గాయపడ్డ పేసర్ ఆకాశ్ దీప్ సైతం తిరిగి చోటు దక్కించుకోగా.. ప్రసిద్ధ్ కృష్ణపై వేటు పడింది. దేశవాళీ సంచలనం సర్ఫరాజ్ ఖాన్‌కు కూడా మరో మొండిచెయ్యే ఎదురైంది. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్ 14 నుంచి కోల్‌కతా వేదికగా జరగనుండగా.. రెండో మ్యాచ్ 22న గువాహటిలో ప్రారంభం కానుంది.ఈ నెల 13,16,19 తేదీల్లో సౌతాఫ్రికా– ఏతో జరిగే మూడు అనధికార వన్డేలు ఆడే భారత్–ఏ జట్టును కూడా సెలెక్టర్ల ప్రకటించారు. తిలక్ వర్మ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, ఇషాన్ కిషన్, ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, విప్రజ్ నిగమ్, మానవ్ సుతార్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ అవకాశం అందుకున్నారు.భారత టెస్ట్ టీమ్: శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్‌దీప్. భారత్–ఏ జట్టు: తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, ఇషాన్ కిషన్, ఆయుష్ బదోని, నిశాంత్ సింధు, విప్రజ్ నిగమ్, మానవ్ సుతార్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్.

# అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..?



తెలుగులో రిజల్ట్ తో సంబంధం లేకుండా అవకాశాలు అందుకుంది శ్రీ లీల. ధమాకా హిట్ తర్వాత వరుస సినిమాలు చేసిన అమ్మడు సరైన ఫలితాలు రాబట్టుకోలేదు. ఐతే అమ్మడు మాత్రం ఇప్పటికీ తన ప్రయత్నాలు కొనసాగిస్తుంది. రీసెంట్ గా వచ్చిన మాస్ జాతరతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కాలని చూసినా కూడా అది జరగలేదు. ఐతే శ్రీలీల తెలుగుతో పాటు హిందీలో సినిమాలు చేస్తుంది. తమిళ్ లో తొలి సినిమా పరాశక్తితో వస్తుంది.శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాను సుధ కొంగర డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా కనిపించనున్నారు. తమిళ్ లో శ్రీలీలకు తొలి అవకాశం గా పరాశక్తి వచ్చింది. ఈ సినిమాతో ఎలాగైనా కోలీవుడ్ లో తన టాలెంట్ ప్రూవ్ చేయాలని చూస్తుంది. తెలుగు సినిమాల్లో శ్రీలీల డ్యాన్స్ లకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. కానీ యాక్టింగ్ పరంగా ఆమెకు సరైన గుర్తింపు రావట్లేదు.అందుకే కోలీవుడ్ లో కొత్తగా కెరీర్ స్టార్ట్ చేసిన శ్రీ లీల బలమైన పాత్రలు, యాక్టింగ్ కి స్కోప్ ఉన్న రోల్స్ తో మెప్పించాలని చూస్తుంది. పరాశక్తి సినిమాతో శ్రీ లీల తమిళ్ లో తన సత్తా చాటాలని చూస్తుంది. సినిమా నుంచి వచ్చిన టీజర్ ఇంట్రెస్టింగ్ గా అనిపించగా రీసెంట్ గా పరాశక్తి నుంచి ఒక సాంగ్ కూడా రిలీజైంది.పరాశక్తి సినిమా 2026 సంక్రాంతి రేసులో రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాతో శివ కార్తికేయన్ భారీ టార్గెట్ పెట్టుకున్నట్టు తెలుస్తుంది. శ్రీ లీల కూడా ఈ సినిమాతో హిట్ టార్గెట్ పెట్టుకుంది. శ్రీ లీల హిందీలో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది. అక్కడ కూడా అమ్మడు తన డ్యాన్స్ అండ్ యాక్టింగ్ తో బీ టౌన్ ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది. శ్రీ లీల టాలెంట్ ని పర్ఫెక్ట్ గా వాడుకునే ఛాన్స్ కోసం ఎదురుచూస్తుంది అమ్మడు. తమిళ్ లో పరాశక్తితో అమ్మడికి మంచి క్రేజ్ వచ్చేలా ఉంది.కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లోనే కాస్త ఎక్కువ జాగ్రత్త పడాల్సి ఉంటుంది. పరాశక్తి విషయంలో శ్రీలీల మాత్రం చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు అర్ధమవుతుంది. ఈ సినిమా రిలీజ్ తర్వాత శ్రీలీలకు కచ్చితంగా తమిళ్ లో వరుస ఛాన్స్ లు వచ్చి తీరేలా ఉన్నాయి. శివ కార్తికేయన్ మదరాసి మిస్ ఫైర్ అయ్యింది కాబట్టి పరాశక్తితో సర్ ప్రైజ్ చేయాలని చూస్తున్నాడు. ఆకాశమే హద్దు సినిమాతో మెప్పించిన డైరెక్టర్ సుధా ఈ సినిమాతో ప్రేక్షకులను మెప్పిస్తుందో చూడాలి.

# ఇంతమందిలో బన్నీ నెక్స్ట్ ఎవరితో అబ్బా?



పుష్ప సినిమా అల్లు అర్జున్ లైఫ్ మొత్తాన్ని మార్చేసింది. అప్పటివరకు స్టైలిష్ స్టార్ గా ఉన్న బన్నీని ఈ సినిమా ఐకాన్ స్టార్ గా మార్చడమే కాకుండా ఏకంగా ఆ సినిమాతో నేషనల్ అవార్డు అందుకునే స్థాయికి చేర్చింది. ఈ ఫ్రాంచైజ్ లో వచ్చిన పుష్ప1, పుష్ప2 సినిమాలు ఏ రేంజ్ కలెక్షన్లను అందుకున్నాయో, ఎలాంటి రికార్డులను సొంతం చేసుకున్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.పుష్ప తర్వాతే అల్లు అర్జున్ మార్కెట్ విపరీతంగా పెరిగింది. పుష్ప2 తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న బన్నీ, ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. 2027లో ఈ మూవీ రిలీజ్ కానుంది. ఓ వైపు ఆ సినిమాకు సంబంధించిన షూటింగ్ లో పాల్గొంటూనే బన్నీ కొత్త కథలను వింటున్నారు. ఇప్పటికే బన్నీతో సినిమాలు చేయడానికి పలువురు డైరెక్టర్లు ఆసక్తిగా ఉన్నారు.పుష్ప2 కు ముందు సంవత్సరం నుంచే బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీతో బన్నీ ఓ ప్రాజెక్టు కోసం చర్చలు జరగ్గా, ఆ డిస్కషన్స్ కూడా పాజిటివ్ గానే ఉన్నాయి. ఈ ఇద్దరూ కలిసి సినిమా చేయాలంటే కొంత కాలం ఎదురుచూడక తప్పదు. సంజయ్ లీలా భన్సాలీతో పాటూ బోయపాటి శ్రీను కూడా అల్లు అర్జున్ తో సినిమా చేయాలని చూస్తున్నారు. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన సూపర్ హిట్ మూవీ సరైనోడుకు సీక్వెల్ గా సరైనోడు2ను చేయాలని బోయపాటి భావిస్తున్నారట. ప్రస్తుతం అఖండ2 పనుల్లో బిజీగా ఉన్న బోయపాటి ఆ సినిమా తర్వాత సరైనోడు2 చేయాలనుకుంటున్నారని, అల్లు అర్జున్, అల్లు అరవింద్ నుంచి బోయపాటికి గ్రీన్ సిగ్నల్ వస్తే ఈ సినిమా కార్యరూపం దాల్చే అవకాశాలున్నాయి.మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా ఓ సినిమా చేయాలని భావించిన నిర్మాత దిల్ రాజు వీరిద్దరికీ ఓ మీటింగ్ ను ఏర్పాటు చేయగా, ఇద్దరూ ఇప్పుడు స్క్రిప్ట్ పై డిస్కషన్స్ చేస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతానికైతే ఈ కాంబినేషన్ పై ఎలాంటి అప్డేట్ లేదు కానీ ఒకవేళ ఈ కాంబోలో సినిమా రావాలంటే చాలా ఏళ్లు వెయిట్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం డ్రాగన్ తో బిజీగా ఉన్న నీల్, ఆ తర్వాత కెజిఎఫ్3, సలార్2 ను చేయాల్సి ఉంది.ఇవి కాకుండా ఎస్ఎస్ రాజమౌళి, కొరటాల శివ దర్శకత్వంలో కూడా అల్లు అర్జున్ సినిమాలు చేయనున్నారని అంటున్నారు. అయితే రాజమౌళి ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 లో తలమునకలై ఉన్నారు. ఎంతలేదన్నా ఆ సినిమా పూర్తవడానికి రెండేళ్లు పడుతుంది. ఇక కొరటాల శివతో గతంలోనే బన్నీ ఓ సినిమాను అనౌన్స్ చేశారు కానీ కొన్ని కారణాల వల్ల అది ఆగిపోయింది. మళ్లీ ఈ కాంబోలో సినిమా వస్తుందని, పుష్ప2 తర్వాత బన్నీకి కొరటాల ఓ కథను చెప్పారని, రానున్న రోజుల్లో దీనిపై ఇద్దరూ డిస్కషన్స్ చేయనున్నారని తెలుస్తోంది. వీరిలో బన్నీ తన తర్వాతి సినిమాను ఎవరితో చేస్తారో కానీ, అల్లు అర్జున్ తన నెక్ట్స్ మూవీని వీరిలో ఎవరితో చేసినా అది నెక్ట్స్ లెవెల్ లో ఉండటం ఖాయం.

# మొదటి పాటతోనే పిచ్చెక్కించే ప్లాన్



నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్‌తో పాటు తెలుగు ప్రేక్షకులు మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'అఖండ 2'. ఇప్పటికే వచ్చిన అఖండ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, సనాతన ధర్మ గురించి చెప్పడంతో హిందువులు మరింత ఆసక్తిగా అఖండ 2 కోసం ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా కోసం ఆ మధ్య జరిగిన మహాకుంభమేళలో కొన్ని విజువల్స్ చిత్రీకరించడంతో పాటు, అత్యంత ప్రమాదకరమైన ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించారు. ముఖ్యంగా హిమాలయాల్లో ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ చేసినట్లు మేకర్స్ ద్వారా తెలుస్తోంది. సాధారణంగా బాలకృష్ణ చాలా స్పీడ్‌గా సినిమాలు చేస్తూ పోతాడు. కానీ ఈ సినిమా విషయంలో ఆయన చాలా స్లోగా ఉన్నాడు. అంతే కాకుండా బోయపాటి శ్రీను అడిగినంత సమయంను బాలకృష్ణ ఈ సినిమా కోసం ఇవ్వడంతో బెస్ట్ ఔట్ పుట్ వచ్చిందని మేకర్స్ అంటున్నారు.ఇప్పటికే సినిమాను డిసెంబర్ 5న విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. అఖండ 2 సినిమా విడుదలకు నెల కూడా సమయం లేదు. అయినా ఇప్పటి వరకు మ్యూజిక్ వినిపించడం లేదు, అసలు ఇప్పటి వరకు తమన్ నుంచి ఎలాంటి సౌండ్ లేదు ఏంటి అంటూ అభిమానులు ఆందోళనతో ఎదురు చూస్తున్న సమయంలో వచ్చింది మొదటి పాట ప్రకటన. ఎట్టకేలకు అఖండ 2 నుంచి మొదటి పాట రాబోతున్న నేపథ్యంలో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఆ ఆనందం రెట్టింపు అయ్యే విధంగా ఆ పాటను శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ వంటి గొప్ప మాస్ డెవోషనల్ సింగర్స్ పాడబోతున్నట్లుగా తమన్ ప్రకటించిన నేపథ్యంలో పాటపై అంచనాలు మరింతగా పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ పాట ఉంటుంది అనే నమ్మకంను తమన్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు.అఖండ సినిమాకి ప్రధాన ఆకర్షణగా మ్యూజిక్ నిలిచిందని ఇప్పటికీ అంటూ ఉంటారు. బాలకృష్ణ గత కొంత కాలంగా తన ప్రతి సినిమాకు తమన్‌తో సంగీతాన్ని ఇప్పిస్తున్నాడు. ఇద్దరి మధ్య అనుబంధం మరింతగా పెరుగుతూ వచ్చింది. బాలకృష్ణ తనను చాలా ఆప్యాయంగా చూసుకుంటాడని తమన్ అంటూ ఉంటాడు. అలాంటి బాలకృష్ణ కోసం తన బెస్ట్ ఇవ్వాలనే ఉద్దేశంతో చాలా దూరం నుంచి సింగర్స్ ను, ఎక్కడెక్కడో ఉన్న వారిని తీసుకు వచ్చి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇప్పించడం జరిగింది. అలాంటి తమన్ ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ వంటి వారితో పాడిస్తున్న నేపథ్యంలో సహజంగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అఖండ 2 ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉంది అనుకుంటే, మొదటి పాటతోనే ఫ్యాన్స్‌కి మాత్రమే కాకుండా అందరికీ తమన్ పిచ్చెక్కి పోయి, సినిమా కోసం వెయిట్ చేసే పరిస్థితి తీసుకు వచ్చేలా ఉన్నాడు.సినిమా మరో నెల రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అందుకే ప్రమోషన్ బాధ్యత మొత్తం తమన్ తన భుజాల మీద వేసుకున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం తన పూర్తి దృష్టి అఖండ 2 పైనా తమన్ పెట్టాడట. పాటల బ్యాలన్స్ వర్క్‌తో పాటు బీజీఎం విషయంలో తమన్ దేశం మొత్తం నుంచి టెక్నీషియన్స్ ను తెప్పిస్తున్నాడు. సరికొత్త మిక్సింగ్ టెక్నిక్స్ ను వినియోగిస్తున్నాడు. దాంతో ఈ సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ నెవ్వర్ బిఫోర్ అన్నట్లుగా ఉంటుంది అనే విశ్వాసంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ సినిమాను నిర్మిస్తున్నారు. బాలకృష్ణ డ్యూయెల్ రోల్ లో నటిస్తున్న ఈ సినిమాలో ఆది పినిశెట్టి కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. బోయపాటి ఈ సినిమాను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని రూపొందించాడు. తనపై ఉన్న విమర్శలకు అఖండ 2 తో సమాధానం ఇవ్వడానికి బోయపాటి చాలా సీరియస్‌గా ఉన్నాడని తెలుస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM